జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 18 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



దొంగలు దొరికిపోతారనే భయంతోనే

## సతీష్ కుమార్‌ను అంతమొందించారు

- టీటీడీ పరకామణిలో రూ.100 కోట్ల చోరీ జరిగిందన్న మంత్రి పార్థసారథి
- ఫిర్యాది సతీష్ కుమార్‌ను హత్య చేశారని ఆరోపణ
- వివేకా హత్య తరహాలోనే దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నమని వ్యాఖ్యలు
- నెల రోజుల్లోనే ఛార్జ్‌షీట్, రాజీ కుదర్చడంపై తీవ్ర అనుమానాలు

**తిరుమల**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణిలో జరిగిన రూ.100 కోట్ల విదేశీ కరెన్సీ చోరీ కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌ను అంతమొందించారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపి, దోపిడీకి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల క్షేత్రంలో గత పాలకులు - మిగతా3లో

- 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రాధాన్యం కేంద్రంలో పెరిగింది
- మోదీ మూడోసారి ప్రధాని అయ్యేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని అందించగలిగింది తెలుగుదేశం పార్టీ.
- గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు కేంద్ర పెద్దలతో చాలా సఖ్యతగా మెలుగుతూ వచ్చారు
- గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు
- ఏ విషయంలోనూ గాబరా పడటం లేదు
- కేంద్రంతో ఇబ్బందులు తెచ్చుకునే పరిస్థితి లేదు





# దగ్గరగా.. దూరంగా

### బీజేపీ పెద్దలకు దగ్గరవుతున్న చంద్రబాబు
### కేంద్ర పెద్దల వైఖరి పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు


**విజయవాడ**

ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర పెద్దల వైఖరి పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రాధాన్యం కేంద్రంలో పెరిగింది. దానికి కారణం ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉండి.. మోదీ మూడోసారి ప్రధాని అయ్యేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని అందించగలిగింది తెలుగుదేశం పార్టీ. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు కేంద్ర పెద్దలతో చాలా సఖ్యతగా మెలుగుతూ వచ్చారు. గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఏ విషయంలోనూ గాబరా పడటం లేదు. కేంద్రంతో ఇబ్బందులు తెచ్చుకునే పరిస్థితి లేదు. అయితే ఈ కేంద్ర పెద్దలతో నమ్మదగని మిత్రుడు అనిపించుకున్నారో.. - మిగతా3లో



## ఢిల్లీలో అలా చేయడం కుదరదు

- కాలుష్య నియంత్రణకోసం నిర్మాణం రంగాన్ని పూర్తిగా నిలిపివేయడం సరైన చర్యకాదు
- ఢిల్లీతో పాటు ఆ నగర పరిసర ప్రాంతాలలో నిర్మాణాలు, ఇతర కట్టదాలపై విధించిన నిషేదాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది
- పర్యావరణ పరిరక్షణ అనేది అభివృద్ధిని అడ్డుకోకుండా ఉండాలి
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్



## భారీ విధ్వంసానికి కుట్ర!

- ఢిల్లీ కారు బాంబు కేసు దర్యాప్తులో కీలక విషయాలు..!
- కశ్మీర్ ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ సహ కుట్రదారుడు అమీర్ రషీద్ అలీ కీలక విషయాలు వెల్లడి
- ఆత్మాహుతి బాంబర్ కోసం అన్వేషన జైష్ ఏ మహ్మద్‌తో ముడిపడి ఉన్న అంతర్రాష్ట్ర ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తులో ప్రమాదకరమైన కొత్త కోణం వెలుగులోకి వచ్చినట్లయ్యింది.

# 19న రైతు ఖాతాల్లో డబ్బు

- వైయస్సార్ జిల్లా బటన్ నొక్కి ఖాతాల్లో జమ చేయనున్న సీఎం చంద్రబాబు
- ఒక్కో రైతు ఖాతాలో రూ. 7 వేలు జమ
- అన్నదాతా సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల
- అర్హులైన రైతులందరికీ ఇవ్వాలని అధికారులను ఆదేశించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**టెక్కలి**

అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గం లోని నిమ్మాడ క్యాంప్ కార్యాల యం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచలను అధికారుల కు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి - మిగతా3లో



# ఏపీ రాజధానిగా అమరావతిని పార్లమెంట్‌లో చట్టం చేయాలి



- అమరావతి రైతుల ఐకాస
- గత ప్రభుత్వంలో చేసిన మూడు రాజధానుల కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది
- ఆ కేసును త్వరగా ఉపసంహరించుకోవాలి
- అలాగే రాజధానిలో ఆర్-5 జోన్ కేసును కూడా ఉపసంహరించుకోవాలి
- రైతులకు ఇవ్వాల్సిన వార్షిక కౌలు కొంతమందికి జమ కాలేదు.

**అమరావతి**

ఏపీ రాజధానిగా అమరావతిని పార్లమెంట్‌లో చట్టం చేసేలా చూడాలని అమరావతి రాజధాని రైతుల ఐక్య కార్యాచరణ సమితి ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధాని బిల్లును ప్రవేశపెట్టేలా కృషి చేయాలని చెప్పింది. సోమవారం అమరావతి రాజధాని రైతుల ఐక్య కార్యాచరణ సమితి మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. రాజధాని ప్రాంతంలోని రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రైతుల ఐకాస సభ్యులు కోరారు. గత ప్రభుత్వంలో చేసిన మూడు రాజధానుల కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆ కేసును త్వరగా ఉపసంహరించుకోవాలి. అలాగే రాజధానిలో ఆర్-5 జోన్ కేసును కూడా ఉపసంహరించుకోవాలి. రాజధాని గ్రామాల్లోని - మిగతా3లో

## ఆ ఆపరేషన్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమే

- పాక్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఆర్మీ చీఫ్
- దాయాది ఏదైనా దుశ్చర్యలకు పాల్పడితే గట్టి గుణపాఠం చెప్పేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉంది
- ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమే
- పాక్ అవకాశం ఇస్తే.. పొరుగుదేశంతో బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో దాయాదికి మేము నేర్పిస్తాము'



# డిసెంబర్ 6 7 కడపలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ





సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాగులూరి విశ్వనాథ్

**రాయచోటి నవంబర్ 17 ప్రజా జ్యోతి** డిసెంబర్ 6 7 కడపలో జరిగే సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పట్టణ పరిధిలో సరస్వతి నగర్ వీధిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాగులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ కార్పొరేట్ మతతత్వ మనువాద శక్తులను ప్రతిఘటిద్దాం సమానత్వం సౌభ్రాతృత్వం ప్రాత్రత్వం ప్రజాస్వామ్యం వర్ధిల్లే ప్రజల ఆంధ్ర ప్రదేశ్ ను నిర్మిద్దాం అనే నినాదంతో డిసెంబర్ 6 7 కడపలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీ ప్రకారం ప్రత్యేక హోదా ఇవ్వాలని అలాగే రాయలసీమ ఉత్తరాంధ్ర లాంటి వెనుకబడిన ప్రాంతంల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు గత ప్రభుత్వం లో ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన కోరారు వైద్య రంగంలో ప్రైవేటీకరణ రద్దు చేయాలి మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని అన్నారు కక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు విద్యారంగ ప్రైవేటీకరణ నిలిపివేయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేసి పరిశ్రమలలో 80% ఉద్యోగాలని ఆయన కోరారు నిరుద్యోగ యువతకు ప్రతినెల 5000 రూపాయలు నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్ని రంగాల కార్మికులకి ఈఎస్ఐ పిఎఫ్ లను వర్తింపుచేయాలి అలాగే ఆదివాసి ప్రాంతాలలో 1/170 యాక్ట్ ను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు జాతీయ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు కనీస వేతనం అమలు చేయాలని ఇదే తరహాలో పట్టణ ఉపాధి హామీ కార్మిక చట్టాన్ని తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు శేఖర్ రెడ్డి ప్రసాద్ తో పాటు శెట్టిపల్లి సాయికుమార్, దర్బార్, ఎర్రన్న, వలి, బుక్కే నాయక్ తదితరులు పాల్గొన్నారు

# శస్త్ర కాలేజ్ కరస్పాండెంట్ శేఖర్,రమణ ఆధ్వర్యంలో ఆన్లైన్ చైల్డ్ సెక్సువల్ ఎక్స్ప్లాయిటేషన్ పై అవగాహన ర్యాలీ

**గుంతకల్లు నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** పట్టణంలో గల శాస్త్ర కాలేజ్ కరస్పాండెంట్ బిసి శేఖర్, మరియు రమణ ఆధ్వర్యంలో సోమవారం రోజున, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్,లో భాగంగా, మరియు సి ఆర్ సి వీక్ సందర్భంగా హాండ్స్ సంస్థ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు పట్టణంలో శస్త్ర కాలేజ్ దగ్గర నుంచి150 మంది విద్యార్థి నిలు, స్థానిక అజంత సర్కిల్ వరకు ఆన్లైన్ చైల్డ్ సెక్సువల్ ఎక్స్ప్లాయిటేషన్పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమాన్ని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ నారాయణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆన్లైన్లో పిల్లలు ఎదుర్కొనే లైంగిక దాడులు, వేధింపులు మోసాల వంటి ప్రమాదాలపై, ప్రజల్లో చైతన్యం కల్పించే దుకు కాలేజీ దగ్గర నుంచి స్థానిక అజంత సర్కిల్ వరకు విద్యార్థులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మరియు స్థానిక అజంత సర్కిల్ వద్ద హాండ్స్ సమన్వ సీఈవో నారాయణస్వామి, కళాశాల కరస్పాండెంట్ శేఖర్, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ నారాయణ వీరు మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి తగినట్టుగా పిల్లల్ని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనించాలని, అలాగే మేము కూడా కళాశాల లో ఆన్లైన్ మోసాల పట్ల, ఆన్లైన్ ప్లాట్ఫారంపై విద్యార్థు లు ఎలా ఉండాలో వారికి అన్ని విధాల అప్రమత్తంగా ఉండాల ని చూసిస్తామని మరి ముఖ్యం గా నేటి సమాజంలో రోజు రోజుకి ఆన్లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయా యని,వాటిపైన అప్రమత్తంగా ప్రజలందరూ ఉండాలని, మరియు విద్యార్థులపై లైంగిక దాడులు, వేధింపులు మోసా లపై, ఎప్పటికప్పుడు అప్రమం తంగా ఉండాలని,ఆన్లైన్ మోసాల గురించి తెలిసినవా రు తెలియని వారికి తెలియజే యాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## రామాపురం మండలం బండపల్లి వద్ద రోడ్డు ప్రమాదం రైతు మృతి

**రామాపురం నవంబర్ 17 ప్రజా జ్యోతి** రాయచోటికడప ప్రధాన రహదారి అంజనేయ స్వామి టెంపుల్ క్రాస్ రోడ్ వద్ద అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక రైతు దుర్మరణం చెందాడు. 07 4761 నంబర్ ఆటోలో ఇద్దరు రైతులు, ఆటో డ్రైవర్ పలన్నాగారిపల్లి నుంచి కూరగాయలు తీసుకుని రాయచోటి మార్కెట్ దిశగా వస్తున్నారు. రాత్రి 2.30 గంటల సమయంలో, వారి ఆటోను వెనుక నుంచి వస్తున్న 0737 నంబర్ కార్ ఢీకొట్టింది. కార్ డ్రైవర్ ఓవర్‌టెక్ చేయబోయి, ఎదురుగా వచ్చిన లారీని తప్పించేందుకు ప్రయత్నిస్తుండగా ఆటో ముందుభాగాన్ని ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ఘటనలో పాలన్నాగారిపల్లి గారిపల్లెకు చెందిన రైతు కోటకొండ పెద్ద రెడ్డయా (57), ఆటో నుండి కిందపడి, తలకు తీవ్ర గాయాలతో మరణించాడు. ప్రమాదం తర్వాత బాధితుడిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ మార్గ మధ్యలోనే ఆయన మృతి చెందినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సౌదీ బస్సు ప్రమాదంపై వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి దిగ్భ్రాంతి



**రాయచోటి నవంబర్ 17 ప్రజా జ్యోతి** సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా నుంచి మదీనా వెళుతున్న భారతీయ యాత్రికుల బస్సు, అగ్ని ప్రమాదానికి గురై అందులో ప్రయాణిస్తున్న 45 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబాలకు శ్రీకాంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## న్యాయవాదుల హక్కుల కోసం నిరంతర పోరాటం

ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్ కుమార్



**రాయచోటి నవంబర్ 17 ప్రజా జ్యోతి** న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాడతామని భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి మరియు ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్ కుమార్ తెలిపారు. బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 17న అన్నమయ్య, కడప జిల్లాల్లో పర్యటించి రాయచోటి కోర్టు ఆవరణలో న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు. 1982లో జస్టిస్ కృష్ణయ్యర్ ఆధ్వర్యంలో స్థాపితమైన ఐఏఎల్ న్యాయవాదుల హక్కుల కోసం నిరంతరం సేవ చేస్తోందని తెలిపారు. మళ్లీ బార్ కౌన్సిల్ సభ్యుడిగా గెలిపిస్తే న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నెల్లూరు జిల్లాలో ప్రథమంగా గిడ్డంగి వీధిలో బంగారు ముడి వస్తువుల ( గోల్డ్ స్పేర్ పార్ట్స్ )షాపు ప్రారంభోత్సవం జరిగింది.



**నవంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి.** మారుతున్న కాలానుగుణంగా బంగారు పని చేసే నిపుణులకు అందుబాటులో వారు తయారు చేసే బంగారు వస్తువులకు కావలసిన చిన్న చిన్న బంగారు ముడి వస్తువులు వారు తయారు చేసుకొని బంగారు వస్తువులను తయారు చేయడం సమయం ఎక్కువ పడుతున్నందున అట్టివారికి వారి పనిలో సమయం కలిసి వచ్చే విధంగా బంగారు వస్తువుల తయారీలో సులువైన పద్ధతిగా వారికి అవసరమగు బంగారు ముడి వస్తువులను నెల్లూరు జిల్లాలో ప్రథమంగా గిడ్డంగి వీధిలో బంగారు వస్తువుల షాపును ప్రారంభించడం జరిగింది . ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మవరపు సుబ్బారావు, ఎం రామకృష్ణ, సుభాన్, మరియు షేక్ సందాని భాష, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## నూతనంగా చౌక్ కేఫ్ ను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్ గారు



**కర్నూలు ప్రతినిధి నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** కర్నూల్ నగరంలో గడియారం హాస్పిటల్ దగ్గర చౌక్ కేఫ్ ను మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు కేఫ్ యజమాని సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య దృష్ట్యా బెల్లం టి లెమన్ టీ ఆర్గానిక్ టీ స్పెషల్ గా దొరుకుతుందని తెలియజేశారు అంతేకాకుండా కేఫ్ లో నో స్మోకింగ్ జోన్ గా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకుడు సూర్య ప్రకాష్ జనసేన పార్టీ నాయకుడు హర్షద్ ప్రోత్సహించారు మరియు మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా నుంచి సమస్యల కోసం కలెక్టర్ రేట్ కు వచ్చిన మాదిగ ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్



**రాయచోటి నవంబర్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి మాదిగ ప్రజలు భూ సమస్యలు మరియు ఇండ్ల సమస్యల కొరకై జిల్లా కలెక్టరేట్లో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ గారికి అర్జీలు ఇవ్వడానికి వచ్చారు అంతేకాకుండా మాదిగ ప్రజల సమస్యలు తెలుసుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన మాదిగల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ అన్న గారికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను విన్నవించుకున్నారు బాధితులు అందరితో మాట్లాడి నేను కలెక్టర్ గారి తో మాట్లాడి మీ సమస్యలు అన్ని పరిష్కరించి మాదిగలకు ఏ సమస్యలు లేని గ్రామం గా చూడాలని ఎం.డి. పి.ఎస్ యొక్క ఆంక్ష కావున దాన్నికి కట్టుబడి మాదిగల పోరాట సమితి ఎప్పుడు మాదిగ జాతి ప్రజలకు అండగా ఉంటుందని వారితో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగల పోరాట సమితి యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ అన్న గారు జిల్లా అధ్యక్షులు సురేష్, ఉమ్మడి జిల్లా

## హిందూపురం వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం పై దాడి

› ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం




**బాపట్ల, నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** హిందూపురం వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంపై జరిగిన దాడి అత్యంత విచారకరమైందని, ఇటువంటి చర్యలకు నైతిక బాధ్యత స్థానిక టీడీపీ నాయకత్వానిదేనని బాపట్ల జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అభిప్రాయపడ్డారు. బాపట్లలో మీడియాతో మాట్లాడిన వీరు రాజకీయాలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరగాలి. భయపెట్టి, బెదిరించి ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నించడం ప్రజలు ఎప్పుడూ సమర్థించరు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు సాగుతున్న పార్టీ. కేవలం దాడులు చేసి మనోధైర్యం దెబ్బతీయాలన్న భావన మూర్ఖత్వం మాత్రమే, అని పేర్కొన్నారు. కోన రఘుపతి మాట్లాడుతూ, ఎన్టీ రామారావు నడిపిన రాజకీయాలకు విలువలు ఉండేవి. కానీ ఇవాళ టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను పక్కన పెట్టి, అరాచకాలు, తప్పుదోవ పట్టించే రాజకీయాలతో ముందుకు సాగుతోంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు అన్నారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఉద్రిక్తతలకులోనే దాడులతో వైఎస్ఆర్‌సీపీ వెనుకాడదు. ప్రజల మధ్యకు ఉన్నప్పుడు ఎంత ఒత్తిడి చేసినా వెనక్కి తగ్గేది లేదు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు గట్టి సమాధానం చెబుతారు. నేడు నోటితో మాట్లాడలేకపోయినా, రేపు ఓటుతో తీర్పు ఇచ్చే శక్తి ప్రజలకు ఉంది, అని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వ విధానాలు ప్రజల్లో అసంతృప్తి పెంచుతున్నాయని, పెరుగుతున్న దౌర్జన్యాలు పాలనపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా పాఠాలు నేర్చుకుని రాజకీయాల్ని నైతికతతో నడపాలి. లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. వైఎస్ఆర్‌సీపీ నేతలు చివరగా పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ముందుకు సాగాలి. అణిచివేత రాజకీయాలకు భయపడే పరిస్థితి లేదు. ప్రజల ఆశీస్సులు మనతో ఉన్నాయి అని తెలిపారు.

## కర్నూలులో కర్ణాటక బ్యాంక్ ఘనంగా నూతన ప్రారంభోత్సవం

ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథి మంత్రివర్యులు టీజీ భరత్ గారు




**కర్నూలు ప్రతినిధి నవంబర్ 17 ( ప్రజాజ్యోతి న్యూస్ )** కర్ణాటక బ్యాంక్ మరియు ఏ.టీ.ఎం సేవలు వ్యాపారస్తుల ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అందరూ సేవలు ఉపయోగించుకోవాలని మంత్రి టీజీ భరత్ కర్నూలు లో అన్నారు నగరం లోని ఎన్ ఆర్ పేట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కర్ణాటక బ్యాంక్ ను రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం లో కర్నూలు ప్రాంతం లోని ఓర్వకల్లు కు 10 వేలకోట్ల పెట్టుబడులతో ఇండస్ట్రియల్ లు వచ్చాయని ఓర్వకల్లు ఏరియాలో బ్యాంక్ లు అందుబాటు లో లేవని ఈ అవకాశాన్ని కర్ణాటక బ్యాంక్ వాళ్ళు సద్వినియోగ పర్చుకోవలని అన్నారు అంతేకాకుండా కర్నూలు నగర వ్యాపారస్తులు బ్యాంక్ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు కార్యక్రమం లో బ్యాంక్ రీజనల్ మేనేజర్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు బైట్స్,టీజీ భరత్ భారీ పరిశ్రమల శాఖ మంత్రి

# ఈనెల 30వ తేదీన కడపలో జరిగే భవన నిర్మాణ కార్మికులు నిర్వహించబోయే ప్రాంతీయ సదస్సును జయప్రదంచెయ్యండి

**అన్నమయ్య జిల్లా నవంబర్ 17 ప్రజా జ్యోతి** నిమ్మనపల్లిలో సోమవారం ఉదయం 12 గంటలకు భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన కడపలో జరిగే భవన నిర్మాణ కార్మికులు నిర్వహించబోయే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని అన్నారు 30వ తేదీన భారీగా కార్మికులు కడపకు తరలిరావాలని అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సలీం భాష జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. మీ బి. వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు అందుకు సంబంధించి వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగినది వారు మాట్లాడుతూ సంక్షేమ చట్టం కార్యాచరణ రూపొందించడానికి.ఈ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పాటు దాదాపు ఒకటిన్నర సంవత్సరం దాటిన నిర్మాణ కార్మికుల గురించి పట్టించుకోలేదు పోరాటాలు ఉధృతం చేసి చట్టాన్ని సాధించుకోవలసిన బాధ్యత కార్మికుల పైన ఉందన్నారు కార్మికులు వైద్య సదుపాయం లేక అలాగే ప్రమాదాలు జరిగిన చోట ఆదుకునే నాధుడు లేక కుటుంబాలు వీధిన పడుతున్న ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం కార్మికులను పట్టించుకునే పరిస్థితిలో లేదు అనేకమార్లు రాష్ట్ర అసెంబ్లీలో కూడా ఎమ్మెల్యేలు అడిగిన స్పందన లేదు కావున ఈ సంక్షేమ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతా ఉంది ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండలం భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు ఎస్ చాంద్ బాషా రామచంద్ర పి రాజన్న ఏ నరసింహులు చిన్న రెడ్డప్ప శ్రీనివాసులు అక్బర్ సలీం తదితరులు పాల్గొన్నారు



## రాహుల్ వృద్ధాశ్రమానికి విచ్చేసిన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి లావణ్య.



**పోడూరు, నవంబర్17,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జోగాడ ఉమామహేశ్వరరావు నిర్వహిస్తున్న రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమంనకు పాలకొల్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి లావణ్య, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్ వివిఎస్ ఎన్. లక్ష్మి సోమవారం విచ్చేసినారు.న్యాయ విజ్ఞాన సదస్సు లో బాగంగా ఆశ్రమంలోని వృద్ధులను ఉద్దేశించి మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ న్యాయ ఫరంగా మరియు ప్రభుత్వ పరంగా వృద్దులకు చేయూతనిచ్చే వివరాలను విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయ సలహాదారులు లీగల్ ప్యానల్ లాయర్స్ పూర్ణ రవి చంద్రరావు ,యోహాన్ , చక్రవర్తి , ప్యారా లీగల్ వాలంటరీ పి ఎల్ వి సుజాత పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్,17** :కుక్కునూరు మండలంలోని కిష్టారం పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి కృష్ణ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో పరిశుభ్రత టాయిలెట్స్ మెనూ వంటి విషయాలపై ప్రధానోపాధ్యాయులు చే అడిగి తెలుసుకున్నారు. అలాగే క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థిని విద్యార్థులచే ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యాబోధన చేస్తున్నారనే విషయంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మెనూ విషయంలో క్రమం తప్పకుండా పాటించాలని పరిశుభ్రంగా పాత్రలు కడిగి నాణ్యమైన ఆహారం పిల్లలకు వడ్డించాలని తెలిపారు.అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

## శ్రీ భీమలింగేశ్వర ఆలయములో వైభవంగా శివ పార్వతుల కళ్యాణం.......

శ్రీ బీమలింగేశ్వర స్వామి డ్రాగన్ ఫ్రూట్ అలంకారంతో దర్శనం ఇచ్చారు.......



**చాగలమర్రి , నవంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయములో కార్తీక కడ సోమవారం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం అత్యంత అర్చకులు కైప వెంకట నరసింహ శాస్త్రి వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ పార్వతుల కళ్యాణం వీక్షించారు. కళ్యాణం ఉభయధారులు గడ్డమీది శివ నాగప్ప కుటుంబసభ్యులు , గొంగడి రమేష్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు .రాత్రికి శివ పార్వతుల చాగలమర్రిలో పురవీధులగుండా తొట్టి మెరవని కార్యక్రమం జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి పరిసరాల్లో పిచ్చికుక్కల బీభత్సం చిన్నారులు, వృద్ధులకు భయం





**రాయచోటి నవంబర్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి సమీపంలోని చెన్నముక్కపల్లి గ్రామంలో పిచ్చికుక్కలు భయానకాండ సృష్టిస్తున్నాయి. రాజుల కాలనీలోని వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న ఈ కుక్కలు చిన్నారులు, వృద్ధులపై దాడి చేసే పరిస్థితి నెలకొంది. పిల్లలు బడికి వెళ్లలేని పరిస్థితి, వృద్ధులు ఇంటికే పరిమితమయ్యే పరిస్థితి నెలకొనడంతో కాలనీవాసులు తీవ్ర ఆందోళనలోకి వెళ్లిపోయారు.ప్రతి రోజు రాత్రి భయంతో గడుస్తోంది. పిచ్చికుక్కల అరుపులు, పరుగులు మానవ జీవితాలకు ముప్పుగా మారాయి. ఎప్పుడు దాడి చేస్తాయోనన్న భయం ఎప్పటికప్పుడు వెంటాడుతోంది అంటూ స్థానికులు వాపోతున్నారు.అధికారులు ఇంకా స్పందించకపోవడం మరింత ఆగ్రహానికి దారితీస్తోంది.ఇంకెంతవరకు వేచి చూడాలి? ఎవరైనా గాయపడ్డాకనా చర్యలు? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పిచ్చికుక్కల సమస్యను వెంటనే పరిష్కరించాలని, కాలనీలో రక్షణ చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ శ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం కసాపురం ధన్వంతరి జయంతి వేడుకలు

ఆలయ వ్యవస్థాపకులు ముద్దుల మనవడు నామకరణ ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి తేజ



**గుంతకల్లు నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** కార్తీక మాసం పురస్కరించుకొని ధన్వంతరి స్వామి వారికి విశేషంగా పంచామృత అభిషేకలతో పాటు సుగంధ ద్రవ్యాలుతో అభిషేకం నిర్వహించారు ఈ ధన్వంతరి అభిషేక కార్యక్రమం లో పాల్గొన్న ఉభయదారులు గుంతకల్లు వాస్తవ్యులు సిద్ధోజి దినేష్ బాబురావు ఈ కార్యక్ర మంలో భక్తాదులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చెన్నకేశవ స్వామి మాట్లాడు తూ వైద్యో నారాయణ హరి ఈ ధన్వంతరి అభిషేకంలో పాల్గొ నడం ద్వారా భక్తాదులకు వారి చిరకాలంగా రోగాలు అన్ని నయం అవుతాయి ఆరోగ్యం చేకూరుతుందని చెప్పారు ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తాదు లు అందరికీ ఆరోగ్యం చేకూరా లని ధన్వంతరి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని తెలిపారు.అనంతరం క్రి! శే! తలారి పరుశురాముడు మనవడికి కేదరేశ అని నామకరణం చేశారు. దంపతులు రాజశేకర్ /రూపశ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నిత్యాన్నదానం వందలాది మందికి అన్న ప్రసాదం అందించడం ఈరోజుకి 1016వరోజు దేవస్థానం కి అన్నదానికి వచ్చే భక్తాదులను ప్రేమ , ఆప్యాయతతో చిరునవ్వుతో పలకరిస్తూ అందరి అభిమానులు పొందుతున్న ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ధర్మకర్త తలారితేజ ఉన్నంతలో ఉన్నత సేవ చేయాలని ప్రతి ఒక్కరూ ఈ దైవ పుణ్య కార్యాల్లో భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తలారి రాజశేఖర్ రూప శ్రీ సౌమ్య ,గగన శ్రీ తలారి శివ, మురళి ఆనంద్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.


## హైదర్‌పేటలో వృద్ధుల న్యాయ అవగాహన సదస్సు




**బాపట్ల నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం, ఈస్ట్ బాపట్ల పంచాయతీ పరిధిలోని హైదర్‌పేటలో సోమవారం వృద్ధుల సంక్షేమ చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు జరిగింది. మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్యానెల్ అడ్వకేట్ బి. లీలాకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్, తల్లి తండ్రుల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం2007 ప్రకారం వృద్ధులకు భరణం, సంరక్షణ హక్కులు చట్టబద్ధమని, వాటిని నిరాకరించినపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. మీడియేటర్ అడ్వకేట్ కె. రవిబాబు మాట్లాడుతూ వృద్ధులు బహుమతిగా లేదా బదిలీ చేసిన ఆస్తిని పిల్లలు, వారసులు సంరక్షణ చేయకపోతే ట్రిబ్యునల్ ద్వారా ఆ బదిలీని రద్దు చేయించే అవకాశముండేదని వివరించారు. ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్యారా లీగల్ వాలంటీర్ నల్లమోతు శామ్యూల్ జాన్సన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాణి సుమన్విత, నక్కా జయశీలరావు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ పిల్లిండ్ల మహేష్ గారు తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి పిల్లిండ్ల స్వాతి గారు తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీ పిల్లిండ్ల మహేష్ గారి దంపతులు పెళ్లి రోజు శుభాకాంక్షలు వారు ఇలాంటి పెళ్లి రోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ.....



## పత్తి రైతులను ఆదుకోవాలి..మాజీ హెూంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు



**నందిగామ:( నవంబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు, జి.కొండూరు):** సోమవారం నాడు నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ అవరణలో సిసిఐ ద్వార జరుగుతున్న పత్తి కొనుగోలు ను పరిశీలించేందుకు వచ్చిన కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ను మాజీ హెూంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు కలిసి జిల్లా లో ఈ ఏడాది పత్తి పంట సాగు చేపట్టిన రైతులు అకాల వర్షాల వలన తీవ్రంగా నష్టపోయారని తీవ్రమ్కెన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని సిసీఐ ద్వార నిబంధనలు పేరిట రైతులను ఇబ్బందులు పెట్టకుండా తక్షణమే మద్ధతు ధర కు పత్తి కోనుగోలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు .రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం పత్తి బయ్యర్ కు సిసిఐ సిబ్బందికి పత్తి కష్టాలు వారు పడుతున్న బాధలు గురించి వివరించారు


## కార్తీక మాసం సందర్భంగా అల్లాడుపల్లి దేవలాలలో అన్నదాన కార్యక్రమం



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కార్తీక మాసం సందర్భంగా అల్లాడుపల్లె దేవలాలు సమీపంలో నిర్మిస్తున్న విశ్వబ్రాహ్మణ అన్న సత్రం నుండి గత మూడు వారాల నుండి , మరియు ఈ 4 వ సోమవారం కూడా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి నైవేద్యమును తీసుకొని పోవడం జరిగింది, మరియు కుల, మత భేదం లేకుండా నూతనంగా నిర్మిస్తున్న విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రంలో అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు - కమ్మర మురళీ కృష్ణాచార్యులు, ఉపాధ్యక్షులు - గొడ్లవీటి నాగరత్నాచార్యులు ప్రధాన కార్యదర్శి - వడ్ల శ్రీధర్ ఆచార్యులు ఉప కార్యదర్శి - బాణాల పద్మనాభాచార్యులు కోశాధికారి - అందె గురుబ్రహ్మ చార్యులు. అలాగే కమిటీ సభ్యులు కమ్మర బాలయ్య ఆచార్యులు, గొడ్లవీటి విశ్వ నాధాచార్యులు, కరమల బాల సుబ్రహ్మణ్యం ఆచార్యులు, ద్రోణ శ్రీనివాసాచార్యులు, వడ్ల దేవేంద్రఆచార్యులు, కొరుగోమ్మి గురు బాల బ్రహ్మ చార్యులు,గంగణపల్లె మృత్యుంజయ ఆచార్యులు, చిన్న దండ్లురు రవీంద్ర ఆచార్యులు, పేర్నపాటి శ్రీనివాసాచార్యులు, కమ్మర ఉదయ్ కుమార్ ఆచార్యులు, కమ్మర హరినాథ్ ఆచార్యులు, బొల్లవరం కుళ్లాయి ఆచార్యులు, కొర్రపాటి నీలకంఠా చార్యులు, నెమ్మికంటి నరసింహా చార్యులు, మృత్యుంజయ వీర ప్రతాప్ ఆచార్యులు. యావన్మంది విశ్వబ్రాహ్మణ సంగీయులు పాల్గొన్నారు.

## పద్మవిభూషణ్ రామోజీ రావు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన ఐటీడీపీ నాయకులు

కసినేని మహేంద్ర నాయుడు, నాగభూషణ్ రెడ్డి,ధన, గణేష్, శ్రీహరి నాయుడు



**రాయచోటి నవంబర్ 17 ప్రజా జ్యోతి** తెలుగు వెలుగు పద్మవిభూషణ్ రామోజీ రావు గారి జయంతి సందర్భంగా ఘననివాళులు. నిష్పక్షపాత జర్నలిజానికి నూతన ప్రమాణాలు ఏర్పరచి, ఈనాడు సంస్థల ద్వారా సమాజంపై అపూర్వమైన ప్రభావం చూపిన మహనీయుడు. వ్యాపారాల్లోనూ ప్రజాహితం, విలువలు, నైతికతను ప్రతిష్ఠించిన అరుదైన దూరదృష్టి కలిగిన వ్యక్తి జయంతి సందర్భంగా రామోజీ గారికి ఘననివాళులు అర్పిస్తున్నాను..

# అర్జీదారుల మధ్యలోకి వెళ్లి భోజనం రుచి, నాణ్యతపై ఆరా తీసిన కలెక్టర్



**బాపట్ల నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అర్జీదారులకు కడుపునిండా, రుచికరమైన ఉచిత భోజనం అందించడం ఎంతో సంతోషదాయకమని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమం సందర్భంగా, కలెక్టరేట్ వద్ద రెడ్ క్రాస్‌తో కలిసి అందిస్తున్న ఈ సేవలను ప్రత్యక్షంగా కలెక్టర్ పరిశీలించారు. పిజీఆర్ఎస్ కార్యక్రమానికి 180 అర్జీలు రాగా, వారితో పాటు వచ్చిన వారికి కూడా ఉచిత భోజనం అందించే విధానాన్ని ఆయన అభినందించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భోజన శిబిరం వద్ద వడ్డిస్తున్న అన్నం, కూరలు, నాణ్యత, రుచి, వేడి వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. కడుపునిండా అన్నం పెడుతున్నారా చాలినంత వడ్డిస్తున్నారా అన్నం, కూరలు రుచిగా ఉన్నాయా అని అక్కడే భోజనం చేస్తున్న ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్, అందరి అభిప్రాయాలను ఓపికగా విన్నారు. అర్జీదారులలో పలువురు, హొటల్స్‌లో డబ్బులు ఖర్చుచేయలేని పరిస్థితుల్లో ఈ ఉచిత భోజనం చాలా ఉపయోగపడుతోందని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో వచ్చేవారికి ఈ సేవ ఎంతో ఉపయుక్తంగా ఉందని వారు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు నారాయణ బట్టు మాట్లాడుతూ అక్షయపాత్ర నుంచి తెప్పిస్తున్న నాణ్యమైన ఆహారాన్ని ప్రతీ సోమవారం 300400 మందికి ఉచితంగా ఇస్తున్నాం. కలెక్టరేట్ నుంచి అందుతున్న ఆర్థిక సహాయం కారణంగానే ఈ కార్యక్రమం జయప్రదంగా కొనసాగుతోంది అని వివరించారు. ప్రజల కోసం మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సేవలను కొనసాగించి, విస్తరించాలని రెడ్ క్రాస్ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ మాట్లాడిన విశేషాలు ౧ ప్రత్యక్ష స్పందనలు

**కడుపునిండా పెట్టారయ్యా**

సంసోను, కారుమూరి వారిపాలెం, చుండూరు మండలం చుండూరు నుంచి స్థలం సమస్య చెప్పుకోవడానికి వచ్చాం. నాకు షుగర్ ఉంది, ఆకలి వేసి ఒళ్ళంతా చెమటలు పట్టాయి. రెడ్ క్రాస్ వాళ్లు 'ఉచిత భోజనం ఉంది' అని చెప్పంగానే వచ్చి తిన్నాను. కడుపునిండా పెట్టారు, చాలా రుచిగా ఉంది. మీరు చల్లగా ఉండాలని కలెక్టర్ దీవించారు.

**భోజనం బాగుందయ్యా**

ఏసు కుమారి, చుండూరు మండలం పొలం సమస్య కోసం వచ్చాను. తిరుగు ప్రయాణానికి చాలా సమయం పడుతుంది. హొటల్‌లో తింటే ఖర్చు ఎక్కువ. ఇక్కడ ఉచితంగా అందించారు. భోజనం చాలా బాగుంది, రూపాయి కూడా అడగలేదు.

**చాలా రుచిగా ఉంది**

**గంగాధర్, కర్లపాలెం**

పేదలకు ఉచితంగా భోజనం ఇవ్వడం గొప్ప పని. అన్నం, కూరలు అన్నీ రుచిగా ఉన్నాయి. పేదలకు కనికరంగా వ్యవహరించడం మాకు ఆనందంగా ఉంది."

**ఇంట్లో తిన్నట్టే తృప్తిగా తిన్నాను**

కొప్పు వెంకటేశ్వరరావు, నగరం మండలం ఉచితంగా, రుచిగా భోజనం పెట్టారు. ఇంట్లో తిన్నట్టుగానే తృప్తిగా తిన్నాను. ఈ సేవ అందిస్తున్నందుకు కలెక్టర్ గారు నూరేళ్లు చల్లగా ఉండాలి. కలెక్టర్ వెంట రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్





**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్:** జి సిగడాం మండలం వాండ్రంగి న్యూ బీసీ కాలనీకి చెందిన కార్పెంటర్ అరసవల్లి రాంబాబు (రాము) పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ప్లే ఉడ్ షాపు ఇటీవల షార్ట్ సర్క్యూట్ కు గురైంది. దీంతో వుడ్ డిజైన్ మిషన్లు , డిజైన్లు వేయుటకు ఉంచిన 60 చెక్క తలుపులు విలువైన పనిముట్లు , ఎలక్ట్రికల్ సామాన్లు మొత్తం గత గురువారం నాడు ఉదయం వేకువజామున 3 మూడు గంటల సమయంలో ఎలక్ట్రికల్ షార్క్ సర్క్యూట్ వలన పూర్తిగా కాలి బూడిద పాలయ్యాయి. ఈ విపత్తు కారణంగా సుమారుగా 25 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. ఈ విషయం తెలిసిన ఎచ్చెర్ల ఎంఎల్ఏ నడుకుదిటి ఈశ్వర రావు సోమవారం బాధితులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ సర్పంచ్ బూరాడ వెంకట రమణ, సర్పంచ్ సాకేటి నాగరాజు, మండలం పార్టీ అధ్యక్షులు కుమారపు రవికుమార్, జనసేన జిల్లా వైస్ ప్రెసిడెంట్ భూపతి అర్జున్, బిజెపి జిల్లా కార్యదర్శి రఘురామ్,మధుపాం సర్పంచ్ అప్పలనాయుడు, దేవరవలస సర్పంచ్ వెంకటరావు మాస్టర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం




**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సోమవారం వైఎస్ఆర్ జిల్లా, కమలాపురం నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల నిమిత్తం.. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి లతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్. నవంబర్ 19న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం లబ్ది మొత్తాన్ని రైతులకు పంపిణీ చేసి రచ్చబండ కార్యక్రమంలోపాల్గొనేందుకు స్థలఎంపిక పై పెండ్లిమర్రి, వీరపునాయుని పల్లె మండలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్. జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి.. రైతుల పంట పొలాలను, ఎరువులు,పురుగు మందుల విక్రయ కేంద్రాలను పరిశీలించ నుండడంతో... సంబంధిత ప్రాంతాల ఎంపిక కోసం పెండ్లిమర్రి, వీరపునాయుని పల్లె మండలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ముందుగా రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కోసం పెండ్లిమర్రి మండల పరిధిలోని చిన్నదాసరి పల్లె పంట పొలాలు, వెల్లటూరు లోని మానస ఫర్టిలైజర్, సీడ్స్, ఫెస్టిసైడ్ సెంటర్ ను, హెలిప్యాడ్ ఏర్పాటుకు వెల్లటూరు లోని పీఎం జెడ్పి హైస్కూల్ ప్రాంగణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్. రైతులతో ముఖాముఖి నిర్వహించే రచ్చబండ కార్యక్రమం నిర్వహణ కోసం.. పెండ్లిమర్రి మండల కేంద్రంలో ఒక ప్రదేశాన్ని, చిన్న దాసరి పల్లి మరో ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్. ముఖ్యమంత్రి హాజరయ్యే కార్యక్రమాలకు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వారి తోపాటు అధిక సంఖ్య లో రైతులు వచ్చే అవకాశం ఉండడం తో.. ఆయా ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, సీఎంవో భద్రతా అధికారులతో చర్చించిన జిల్లా కలెక్టర్. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్న.. సీఎంఓ భద్రతాధికారి కృష్ణారావు, కడప, జమ్మలమడుగు,బద్వేలు,పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్ర మోహన్, చిన్నయ్య, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్,ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్ కుమార్, డ్వామా, డీఆర్డీఏ, మెప్మా పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్ తదితర జిల్లా అధికారులు, నాయకులు పుత్తా నరసింహా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు.

## ఉర్దూ భాషాభివృద్ధికి మహమ్మద్ మునీమ్ విశేష సేవలు

రాష్ట్ర స్థాయి జీవన సాఫల్య పురస్కారంతో సత్కారం



**చింతకొమ్మదిన్నె మండలం నవంబర్ 17 ప్రజాజ్యోతి .** మూలవంక ఉర్దూ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న మహమ్మద్ మునీమ్‌కు ఉర్దూ భాష మరియు విద్యారంగానికి చేసిన విశేష సేవలను గుర్తిస్తూ రాష్ట్ర స్థాయి జీవన సాఫల్య పురస్కారం వరించింది. ఈ సందర్భంగా అంజుమన్ తరక్కీఉర్దూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కడపలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు.రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. గత 25 ఏళ్లుగా ఉర్దూ భాష అభివృద్ధి, విద్యారంగ ప్రగతికి మహమ్మద్ మునీమ్ ఎంతో విశిష్టమైన సేవలు అందించారని వారు ప్రశంసించారు. ఆ సేవల ప్రతిఫలంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉర్దూ అకాడమీ ప్రతి సంవత్సరం అందించే ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఆయనకు లభించినదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమీర్ బాబు జిలాని, భాష నజీర్ అహ్మద్, హిదాయతుల్లా, జిల్లా శాఖ అధ్యక్షుడు సత్తార్ ఫైవ్ జీ తదితరులు పాల్గొని అవార్డు గ్రహీత మహమ్మద్ మునీమ్‌ను ఘనంగా సన్మానించారు.

## హరహర మహాదేవ... శంభో శంకర...


- భక్తిశ్రద్ధలతో భ్రమరాంబ మల్లిఖార్జునుడికి ప్రత్యేక పూజలు
- ఆలయానికి పోటెత్తిన భక్తులు
- ఓం నమః శివాయ అంటూ మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం
- వేద మంత్రోర్చనలతో అభిషేకాలు నిర్వహించిన అర్చకులు విశ్వనాథ శర్మ , రామకృష్ణ శర్మ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** కార్తీక మాస నాల్గవ సోమవారాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో ఆచంటి వీధిలో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కార్తీకమాస శోభను సంతరించుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు కూనపులి విశ్వనాథ శర్మ,కూనపులి రామకృష్ణ శర్మ వివిధ మంత్రాలతో శాస్త్రోక్తంగా భోళా శంకరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా కొలను వద్ద దీపాలను వెలిగించి నీటిలో వదిలారు. ఓం నమః శివాయ ,హర హర మహాదేవా శంభో శంకర అంటూ శివ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది.

## తాడిగొట్ల గ్రామంలో సచివాలయం ప్రారంభం

ప్రజా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే



**చింతకొమ్మదిన్నె మండలం, నవంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్** తాడిగొట్ల గ్రామంలో నూతన సచివాలయాన్ని కమలాపురం శాసనసభ్యులు గౌ. శ్రీ పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, స్థానిక అభివృద్ధి అవసరాలు గురించి వివరంగా తెలుసుకున్నారు. అధ్యక్షత వహించిన "ప్రతి ఇంటి సమస్యను అధికారులు వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు త్వరితగతిన అందించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెళ్లిన మైనార్టీ సోదరుల మృతి దురదృష్టకరం

వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు సాయినాథ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** సౌదీ అరేబియాలో దేవదర్శనానికి వెళ్లిన తెలంగాణకు చెందిన మైనార్టీలు 42 మంది ప్రమాదవశాత్తు బస్సు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. కమలాపురంలో సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు . మక్కా మదీన యాత్ర ముస్లిం మైనార్టీలకు జీవిత ఆశయమని పేర్కొన్నారు.ఎంతో భక్తి ప్రపత్తులతో మక్కాను దర్శించుకుని మదీనా కు బస్సులో వెళుతుండగా బదర్ మదీనా ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్ ను బస్సు ఢీకొని 42 మంది తెలంగాణ మైనార్టీలు సజీవ దహనం కావడం అత్యంత దురదృష్టకర సంఘటన గాఆయన పేర్కొన్నారు ఇందులో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది మృతి చెందడం కూడా చాలా ఆవేదన కలిగిస్తోందన్నారు. దైవ దర్శనానికి వెళ్తూ మృతి చెందిన హైదరాబాదుకు చెందిన 42 మంది ముస్లిం మైనార్టీల ఆత్మకు దేవుడు శాంతి ప్రసాదించాలని కోరారు.

# విఆర్సీ తరహాలో 15 మున్సిపల్ హైస్కూళ్ల అభివృద్ధి





**2026 జూన్ 12 నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు**

**రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**మూడునెలల్లో చింతారెడ్డిపాలెం వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం : మంత్రి నారాయణ**

**నెల్లూరు, నవంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నెల్లూరు నగరంలోని 15 మున్సిపల్ హైస్కూళ్లను విఆర్సీ స్కూల్ తరహాలో అత్యాధునిక వసతులతో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని కర్నాలమిట్ట మున్సిపల్ హైస్కూల్, బీవీఎస్ హైస్కూల్, చిన్నబాలయ్య హైస్కూల్, వైవిఎం మున్సిపల్ మున్సిపల్ హైస్కూళ్లను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. తరగతులను సందర్శించి పాఠశాలలోని మౌలికవసతులపై ఆరాతీశారు. ఆధునీకరణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరుప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు విఆర్సి స్కూల్ అద్భుతంగా తీర్చిదిద్ది ప్రారంభించామని, అదేతరహాలో నెల్లూరునగరంలోని 15 కార్పొరేషన్ హైస్కూళ్లను అభివృద్ధి చేసి వచ్చే జూన్ 12లోగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ 15 హైస్కూళ్లలో ఒకటి నుంచి పదోతరగతి వరకు తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ డిసెంబరు నాటికి ఈ స్కూల్స్ లో చదివే పిల్లలకి నారాయణ కాంపిటీటివ్ మెటీరియల్ ఇచ్చి బాగా చదివి మంచి మార్కులు సాధించేలా శిక్షణ ఇస్తామన్నారు. స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చిన దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, మున్సిపల్ అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


**మూడునెలల్లో చింతారెడ్డిపాలెం వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం : మంత్రి నారాయణ**

నెల్లూరు చింతారెడ్డి పాలెం జాతీయ రహదారి కూడలి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని, మూడు నెలల్లోనే టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. పనులు ప్రారంభమైన ఒక సంవత్సరం లోపు అండర్ పాస్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

# పత్తి కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత..








**జి.కొండూరు:( నవంబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు,జి.కొండూరు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మైలవరంలోని మార్కెట్ యార్డు నందు ( కాటన్ కార్పొరేషన్ ఇండియా) వారిచే పత్తి కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువ ఉండి, చెత్తా చెదారం లేని నాణ్యతగల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. అలాగే రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సూచించారు.ఇక్కడి నుంచి నేరుగా పత్తి కొనుగోలు చేసి 8 మిల్లులకు రవాణా చేయనున్నట్లు వెల్లడించారు. సీసీఐ నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం లోపు ఉండాలన్నారు. ( కాటన్ కార్పొరేషన్ ఇండియా)కేంద్రం ద్వారా పత్తి రైతులకు మద్దతు ధర లభిస్తుందని రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కొనుగోలు కేంద్రం గురించి ప్రజా ప్రతినిధులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగే వాతావరణంలో ప్రతికూల పరిస్థితులు, అధిక వర్షాల వల్ల పత్తిలో నాణ్యత తగ్గిందన్నారు. రైతు సోదరులు పత్తిని ఎక్కువ సేపు ఆరబెట్టి ఇక్కడకు కొనుగోలుకు తీసుకుని రావాలన్నారు. రైతులకు ప్లాస్టిక్ బ్యాగుల్లో కాకుండా గోనె సంచుల్లో లేదా లూజుగా తెస్తే అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు జరిగిన నష్టం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో పెడతామని ఎమ్మెల్యే వసంత అన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, కొనుగోలులో నిబంధనలు సడలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నట్లు ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు 14 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు నియోజకవర్గం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు 14 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు మంచి సదుపాయాలతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ రానుందని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి 14 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలు,వీల్ చైర్స్,బెడ్శీట్లు ఆసుపత్రి సిబ్బందికి అందజేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, డి సి హెచ్ డాక్టర్ హిమదేవి,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ సుజాత, ఆర్ ఎం ఓ శివరాం,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి,డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి,డాక్టర్ పద్మజా,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, టీడీపీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు పేట చంద్రశేఖర్, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, కౌన్సిలర్లు కొవ్వూరు స్వాతి,బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, జనసేన జిలాన్, ఘంటసాల




వెంకటేశ్వర్లు, మున్నా,తలారి పుల్లయ్య, మార్తల గురివి రెడ్డి, బేపారి గౌస్ బాషా,తలారి రమేష్, నూరి, మీగడ చంద్ర, చెన్నారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది,కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలి

**అనంతపురం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి): –** జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, కుష్టు వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని జిల్లా లెప్రసి ఎయిడ్స్ టిబి అధికారి డా.బి.జయలక్ష్మి ఆశాలు, ఏఎన్ఎంలకు సూచించారు. నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్, ఇందిరాగాంధీ నగర్ పరిధిలో సోమవారం హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించగా, ఈ సర్వే ఎక్కువ కుష్టు అనుమానిత కేసులను తీసుకురావాలన్నారు. గుర్తించిన అనుమానిత కేసులను మెడికల్ ఆఫీస్ ద్వారా పరీక్షలు చేయించి నిర్ధారణ అయినా తరువాత ఎండిటి చికిత్స ప్రారంభించాలన్నారు. ఏ ఇంట్లో అయితే కుష్టు కేసు నిర్ధారణ అయిందో ఆ ఇంటి కుటుంబ సభ్యులకు సింగిల్ డోస్ రిఫామైసిన్ ఇవ్వాలని తెలియజేశారు. జిల్లాలో నవంబర్ 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు 14 రోజులు పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది



ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలని టిబి అధికారి సూచించారు. సర్వేలో వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక ప్రాథమిక దశలోనే గుర్తించి ఎండిటి చికిత్స



అందిస్తే అంగవైకాల్యం రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ నాయుడు, పారా మెడికల్ అధికారి నాగన్న, డిపిఎంఓ తిప్పేస్వామి, ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచమల్లు ఆధ్వర్యంలో 12 వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్షలు



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో నియజకవర్గ అధ్యక్షులు ద్వార్శల గురునాథ్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు మోడెం సందీప్ , ఎంపీటీసీ తుపాకుల బాలాజీ నివాస్ ,మండల అధ్యక్షులు నాగు రామాంజినేయులు రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు చంటి, వేంపల్లి శ్రీకాంత్ రెడ్డి ,అర్షద్ , విజయ్ కుమార్ రెడ్డి, నితిన్ రెడ్డి. ఈ దీక్షకు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు జిజిహెచ్ అవకతవకల మీద జాయింట్ కలెక్టర్ కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సిటీ, ఎంఆర్ఐ ఫిల్మ్లను పేదలకు ఉచితంగా ప్రభుత్వమే ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందించిన డీసీసీ అధ్యక్షురాలు ఎన్ డి విజయజ్యోతి మరియు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాష. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను వివరించారు. పేద ప్రజలకు ఎటువంటి ఆంక్షలు విధించకుండా అవసరమైన రోగులకు ఎంఆర్ఐ సిటీ స్కానులు యాదవిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ ప్రాంగణంలో పేదవాడి దగ్గర నుంచి దండుకున్న కొట్లాడి రూపాయలు కాంట్రాక్టర్ తిరిగి పేద ప్రజలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రజల సొమ్మును కాజేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ డిసిహెచ్ఎస్ శాఖతో చర్చించారు, అనంతరం డి సి హెచ్ ఎస్ అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని సంబంధిత ఉన్నతాధికారులకు ఈ అంశంపై విచారణ జరిపి, పేద రోగులకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ఇర్ఫాన్ భాష తెలిపారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ "పేద రోగులు స్కానింగ్ కోసం ఆసుపత్రికి వస్తే, స్కానింగ్ రిపోర్ట్ తో పాటు ఫిల్మ్ కోసం వేరే మొత్తాలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అయినా, పేదలపై అనవసర భారాలు వేస్తున్నాయి. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చాం. పేద ప్రజలకు వైద్యం అడ్డంకులు లేకుండా అందాలన్నది మా అభ్యర్థన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియా లో బస్సు ప్రమాదం,45 మంది హైదరాబాదీలు సజీవ దహనం

**మక్కా యాత్ర పూర్తి చేసుకుని మదీనా కు బస్సులో వెళుతుండగా డీజిల్ ట్యాంకర్ బస్సును ఢీ కొట్టడం తో మంటలు వ్యాప్తి,బస్సు అగ్నికి ఆహుతి**

**నవంబర్ 17 (ప్రజాజ్యోతి):**సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తేన్న బస్సు.. డీజిల్ ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మక్కా యాత్ర ముగించుకుని మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. మొత్తం 54 మంది బృందం నవంబరు 9న హైదరాబాద్ నుంచి జెద్దాకు వెళ్లింది. నవంబరు 23 వరకు టూర్ ప్లాన్ చేశారు. వీరిలో నలుగురు వ్యక్తులు నిన్న కారులో మదీనాకు వెళ్లారు. మరో నలుగురు మక్కాలోనే ఉండిపోయారు. మిగతా 46 మంది మక్కా నుంచి మదీనాకు బస్సులో బయల్దేరారు. మదీనాకు 25 కిలోమీటర్ల దూరంలో ఈ బస్సు చమురు ట్యాంకర్ను ఢీకొట్టింది. ప్రమాదంలో 45 మంది చనిపోయారు. అబ్దుల్ షోయబ్ అనే వ్యక్తి ఒక్కరే బయటపడ్డారు. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో ఉన్నాడు" అని సజ్జనార్ తెలిపారు. మృతుల్లో మల్లేపల్లి, బజార్ ఘాట్, ఆసిఫ్ నగర్ తదితర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది.సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో (భారత కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటుచేసుకుంది. డీజిల్ ట్యాంకర్ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం నేపథ్యంలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు జెద్దాలోని భారత ఎంబసీ వెల్లడించింది.

## పలు సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం

**చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.**



**నెల్లూరు, నవంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) :** కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్రెడ్డి, డి ఆర్ డి ఏ పీడీ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి




– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, నవంబర్ 17 :(ప్రజాజ్యోతి ప్రతినిధి)** – అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. – జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున రెడ్డి, ఆనంద్, రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 395 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. – ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హౌసింగ్ పిడి శైలజ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిఎండబ్ల్యుఈ రామసుబ్బారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, మైన్స్ డిడి ఆదినారాయణ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కార్తిక వనభోజనాలతో కుల బంధాలు మరింత బలోపేతం అవుతాయని జిల్లా కమ్మ సంఘం అధ్యక్షులు కమ్మ కృష్ణమోహన్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

నగర శివారులోని నందికొట్కూరు రోడ్డులో గల కాకతీయ కమ్మ సంఘం ప్రాంగణంలో కమ్మ సంఘ కార్తీక మాస వనభోజన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివ్యంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కృష్ణ మోహన్ మాట్లాడుతూ కార్తీక వన భోజనాలతో ఏడాదిలో ఒక్క సారైనా కుల బాంధవులు ఒక ప్రాంతంలో కలిస్తే బంధాలు.. బంధుత్వాలు మరింత మెరుగు పడుతాయన్నారు. ఇతర కులాల్లో ఉన్న పేదలను సైతం సహకరించేలా ప్రతి ఒక్కరూ ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం 2026 కమ్మ సంఘం నూతన క్యాలెండర్ ను జిల్లా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు, చిన్నారులకు వేరువేరుగా క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు కానుకలు అందజేశారు. మిమిక్రీ, చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కమ్మ సంఘం జిల్లా సెక్రెటరీ రాజశేఖర్, కార్యవర్గ సభ్యుడు రాయపాటి




శ్రీనివాస్ లు మాట్లాడుతూ కార్తీక వనభోజనం మహోత్సవ వేడుక దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి సంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ స్నేహభావంతో మెలుగుతూ ఒక తాటిపైకి వచ్చి సంఘం మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు. డిప్పు ద్వారా 45000 విలువ గల వస్తువులను విజేతలకు అందించినట్లు రాయపాటి వివరించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జంపాల మధుసూదన్, కూసుపాటి బాబ్జి, వెంకట్రామయ్య, ఏపీ కమ్మ సేవా సమితి జాయింట్ సెక్రెటరీ తమ్మినేని రమేష్, గోపి, అమిత్, మీనాక్షి నాయుడు, నాగిరెడ్డి, శేఖర్, నాగేశ్వరరావు, గుమ్మల్ల పుల్లారెడ్డి, విజయ శేఖర్, చంద్రశేఖర్, మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కేడర్ అంతా నాగు వైపే పార్టీ కష్టకాలంలో ఆదుకున్న నాగు

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 17:** మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న చిన్న కారణాలతో విడిపోయినా కానీ,గ్రామస్థాయి నుంచి పట్టు మొత్తం నాగు వైపే ఉన్నట్టు తెలుస్తుంది.మండల పార్టీ పగ్గాలు నాగుకు కాకుండా మరో వ్యక్తికి ఇవ్వాలని పోటీకి తెరపైకి వచ్చినా,కేడర్ మొత్తం నాగు వైపే మొగ్గు చూపు చూపిస్తుంది.పార్టీ కష్టకాలంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కేసులను ఎదుర్కొని కుక్కునూరు మండల కేంద్రంలో నేనున్నానంటూ కార్యకర్తలకు అండగా నిలిచాడని విశ్వసనీయ సమాచారం. అయితే అధికారం రాకముందు కలిసి ఉన్న నాయకులు,అధికారం వచ్చిన తర్వాత విడిపోవడంతో రెండు వర్గాలుగా ఏర్పడ్డారు.పార్టీ పగ్గాలు కోసం ఇరు వర్గాలు పోటీలో ఉన్నందున ఇటు కార్యకర్తల్లో కూడా ఏం జరిగిద్దో అని టెన్షన్కు లోనవుతున్నారు.ఒకవైపు నాగుకే ఇవ్వాలని గ్రామాల వారీగా ప్రెస్ మీట్ లు పెట్టి నాయకులు,కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. మండలం అంతా నాగుకే పట్టు ఉండటం వలన కేడర్ అంతా నాగు వైపే ఉన్నట్టు సమాచారం.కష్టకాలంలో పార్టీని ముందుకు నడిపిన వ్యక్తిగా నాగు ఉండటంతో లోలోపల బయటికి రాని కేడర్ కూడా నాగుకే పార్టీ పగ్గాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలుస్తోంది.వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలంటే కేడర్ కావాలి.ఆ కేడర్ అసంతృప్తి తో ఉంటే, లోలోపల మంతనాలు జరిగి పార్టీకి నష్టం జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని కొందరు ఆలోచన.ఇదిలా ఉండగా పార్టీలో రెండు వర్గాలు కూడా బలమైన సామాజిక వర్గాలు కావడంతో జిల్లా రాష్ట్ర నాయకులు తల పట్టుకుంటున్నారు.ఎవరిని మెప్పించాలి. ఎవరిని బుజ్జగించాలి అనే సందిగ్ధంలో ఉన్నట్టు సమాచారం. విడవమంటే పాముకు కోపం, పట్టమంటే కప్పకు కోపం అన్నట్టు ఉంది వ్యవహారం. విభేదాలు వచ్చిన మొదట్లోనే జిల్లా నాయకత్వం కలుగజేసుకొని సరి చేస్తే ఇప్పుడు ఈ తంటాలు వచ్చేవి కావని కొందరి అభిప్రాయం. జిల్లా,రాష్ట్ర నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కానీ ఇరువర్గాలని మెప్పించి ఒప్పించి సమన్వయం చేస్తే మండలంలో పార్టీ ముందుకు పోయే అవకాశం లేకపోలేదు.



## పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు సైకాలజిస్టుల నిపుణులతో,కెరీర్ కౌన్సిలర్లతో సదస్సు నిర్వహించాలి,

**కర్నూలు ప్రతినిధి నవంబర్ 17 ( ప్రజా జ్యోతి న్యూస్ )**కర్నూలు జిల్లాలోని అనేక కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల్లో ర్యాంకుల పేరుతో విద్యార్థులపై అమితమైన ఒత్తిడిని పెంచుతున్నాయని, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ అనురాధ గారికి వినతి పత్రం సమర్పించింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ విద్యార్థులకు సెలవులు రోజులలో కూడ సెలవు ఇవ్వకుండా ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు నిరంతరంగా తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో జరగబోయే పబ్లిక్ పరీక్షల కారణంగా విద్యార్థులు సహజంగానే భయం ఉంటారని. అయితే ఈ సమయంలో అదనపు తరగతులు, మాక్ పరీక్షలు, ర్యాంకుల దాహం పేరుతో విద్యార్థులపై మరింత ఒత్తిడిని పెంచడం వల్ల వారు నిరుత్సాహానికి గురై ఆత్మహత్య ఆలోచనలకు దారితీసే ప్రమాదం వుందని పేర్కొన్నారు. ర్యాంకులు రాకపోతే విద్యార్థులను పనికిరాని వారిగా చూడడం, వారిలో నెగెటివ్ భావన పెంచే విధానం పూర్తిగా అన్యాయం అన్నారు. తక్షణమే పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం కెరీర్ మార్గదర్శకత, మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, భవిష్యత్ అవకాశాలపై జిల్లాలో సైకాల జిస్టులు, విద్యా నిపుణులు, కెరీర్ కౌన్సిలర్లతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులపై అధిక ఒత్తిడి ప్రైవేట్ విద్యాసంస్థలపై పర్యవేక్షణ చర్యలు తీసుకుని అవసరమైతే సమయ నియంత్రణ మార్గదర్శకాలు జారీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాలు తదితరులు పాల్గొన్నారు.




### 19న కడప జిల్లాకు సీఎం చంద్రబాబు



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సీఎం చంద్రబాబు ఈనెల 19న కడప జిల్లాకు వస్తారని సమాచారం. కమలాపురం నియోజకవర్గ పరిధిలోని పెండ్లిమర్రి మండలంలో ఆయన రైతులతో సమావేశమవుతారు. పీఎం కిసాన్ నిధుల విడుదల తర్వాత క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలిస్తారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నేడు లేదా రేపు అధికారికంగా షెడ్యూల్ రానుంది.


### అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ ముక్కంటి మల్లేశ్వర స్వామి తిరుణాల



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కార్తీకమాసం అంటేనే శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడటం సహజం. అందులో చివరి సోమవారం కావడంతో కడప జిల్లా, మైదుకూరు మండలం, చిన్నయ్యగారి పల్లె సమీపంలోని ముక్కొండ క్షేత్రాన్ని దాదాపు 25 వేలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు కొనసాగించారు. దాతల సహకారంతో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. విజయ నగర సామ్రాజ్య కాలం నుండి ప్రసిద్ధిగాంచిన కోలాటాలతో, భక్తుల శివనామ స్మరణతో ముక్కొండ క్షేత్రం మారుమ్రోగింది.

### పలారం గ్రామంలో ఈరలక్కప్పను కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

› పార్టీ బలపేతానికి నరసింహరాజు సంకల్పం




**గుడిబండ, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 17:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఎస్.ఎల్. ఈరలక్కప్పను సోమవారం గుడిబండ మండలం పలారం గ్రామంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బి.డి. నరసింహరాజు, హేమావతి, ఇతర పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధి, దళిత సంక్షేమం, గ్రామస్థాయి బలపేతం అంశాలపై ఈ సమావేశం చర్చకు వేదికగా నిలిచింది.ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ, "జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యంగా పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషశ్రీ చరణ్ గారు, నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఈరలక్కప్ప గారు నన్ను విశ్వసించి ఈ బాధ్యత అప్పగించారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామస్థాయిలో పార్టీ బలపేతానికి నిరంతర కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే, "దళిత వర్గాల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే వేదికగా ఎస్సీ సెల్ పనిచేయాలి. కష్టకాలంలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రభుత్వ పథకాలు అందించడంలో సహకరించడం నా ప్రధాన లక్ష్యం. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్ గారిని మళ్లీ ముఖ్యమంత్రి చేయడానికి నా వంతు కృషి చేస్తాను" అని నరసింహరాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్రీ ఈరలక్కప్ప గారిని శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### శృంగరాయుని పాలెం గ్రామంలో కార్తీక మాస వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం శృంగ ారాయునిపాలెం గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటుచేసిన ఉసిరి చెట్టు కింద జరిగిన కార్తీకమాస వన సమారాధన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ముందుగా ఉసిరి చెట్టు దగ్గర కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన వనభోజనాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పట్టు చంటిబాబు సర్పంచ్, గరగా గోవింద్ ఎంపీటీసీ, బజ్జపు నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ, అరిణే రాజేష్ ఐటి కోఆర్డినేటర్, అలుమలు నాగు, మాదారపు దుర్గయ్య, కర్ణం వీర్రాజు, వేపాటి వీరబాబు, పుర్రె గంగబాబు,బొడ్డేటి బాబీ తదితరులు పాల్గొన్నారు

# రవాణా శాఖ నిబంధనలు పాటించని ప్రయివేటు ట్రావెల్స్ మరియు విద్యాసంస్థల బస్సులు వాటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి.





....... ఏఐవైఎఫ్

**కర్నూలు ప్రతినిధి నవంబర్ 17 ( ప్రజాజ్యోతి న్యూస్ )**రాష్ట్రంలోని ప్రయివేటు ట్రావెల్స్ మరియు ప్రయివేటు విద్యాసంస్థలు బస్సులు ఎటువంటి ఆర్.టి.ఎ నిబంధనల్ని పాటించకుండా విద్యార్థుల, ప్రయాణికుల ప్రాణాలతో చేగటం ఆడుతున్నాయి ఇలాంటి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న లు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసులు బిసన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలో రవాణా శాఖ మామూళ్ల మత్తులో జోగుతూ, నిద్ర అవస్థలో ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ఆర్.టి.ఎ నిబంధలనలను బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా వారి దందాను కొనసాగిస్తున్నారని, ముఖ్యంగా ప్రయివేటు విద్యాసంస్థలు కనీస ఫిట్ నెస్ లేని బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి,కనీస అనుభవం లేని డ్రైవర్లతో వాహనాలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే ఆర్.టి.ఎ అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తూ విద్యారుల భద్రతను ప్రశ్నర్థకంగా మారుస్తున్నారని, ప్రవేట్ స్కూల్ బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం వలన సంఘటన జరిగినప్పుడు అధిక ప్రాణ నష్టం జరుగుతా ఉందని అలా జరిగినప్పుడు అధికారులు హడావిడి చేయడం కంటే నిబంధనలు పాటించని పరిమితి నుంచి విద్యార్థులను ప్రజలను ఎక్కించే ప్రవేట్ బస్సులపై చర్యలు తీసుకుంటే ఏదైనా సంఘటన జరిగినప్పుడు అధిక ప్రాణ నష్టాలను నివారించవచ్చు అని వారు తెలిపారు, అదేవిధముగా ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పార్సిల్ కొరియర్ సర్వీసులను నిర్వహిస్తూ వారి బస్సులలో ఏమి రవాణా చేస్తున్నారో కూడా తెలియని విధముగా నిర్వహణ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వ అధికారులు హడావిడిగా మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి నామమాత్రపు కేసులవంటి కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ప్రయివేటు ట్రావెల్స్, విద్యాసంస్థల బస్సులను, ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బస్సులను సీజ్ చేసి సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షలు అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు.లేనిపక్షంలో ప్రైవేట్ ట్రావెల్స్, ప్రైవేట్ స్కూల్ బస్సుల తనిఖీల్లో ఆర్ టీ ఓ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు

## వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ ను అభినందించిన బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా

మండలి సెక్రటరీ శ్రీ పి.రంజిత్ బాషా గారు



**కర్నూలు ప్రతినిధి నవంబర్ 17 ( ప్రజాజ్యోతి న్యూస్ )**కర్నూలు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ ఎస్.నాగ స్వామి నాయక్ గారు వారి విధుల నిర్వహణలో చూపుతున్న అత్యుత్తమ ప్రతిభకు అభినందించారు.విద్యార్థుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని,ఆధునిక సాంకేతిక విద్యను వృత్తి కోర్సుల్లో ప్రవేశపెట్టాలని ప్రిన్సిపాల్ శ్రీ నాగ స్వామి నాయక్ గారు కమిషనర్ గారిని తాడేపల్లి ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో సోమవారం నాడు కోరారు.ముఖ్యంగా కాలం మారుతున్న అవసరాలను తీర్చేందుకు డ్రోన్ టెక్నాలజీ సోలార్ టెక్నాలజీ,వంటి తాజా వృత్తి కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు.దేశంలో డ్రోన్ వినియోగం వ్యవసాయం, సర్వేలు, పారిశ్రామిక రంగాలు,భద్రత వంటి విభాగాల్లో విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో, డ్రోన్ టెక్నాలజీ కోర్సు విద్యార్థులకు విశాలమైన అవకాశాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే, పునరుత్పాదక శక్తి రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున సోలార్ టెక్నాలజీ కోర్సు విద్యార్థులకు ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.కర్నూలు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కాలేజీని రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిని సెక్రటరీ గారు ప్రశంసించారు.విద్యార్థుల అవసరాలను గుర్తించి,భవిష్యత్ దృష్టితో కోర్సులను విస్తరించే ప్రయత్నం అభినందనీయమని తెలిపారు.విద్యార్థులకు మరింత నాణ్యమైన వృత్తి విద్య అందించేందుకు అవసరమైన చర్యలను త్వరితగతిన పరిశీలిస్తామని సెక్రటరీ గారు భరోసా ఇచ్చారు.

# వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఘన సత్కారం

– సేవా రత్న స్టేట్ అవార్డు అందుకున్న విశ్వేశ్వరయ్య సేవా సంఘం అధ్యక్షులు కటకం రాజేశ్వర



**బూర్జ ,ప్రజా జ్యోతి న్యూస్ :**శ్రీకాకుళం జిల్లాలో మదర్ తెరిసా సోషల్ వెల్ఫేర్ ఆర్డినేషన్ ఆధ్వర్యంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రాంగణంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించే కార్యక్రమం ఘనంగా జరిగింది. మదర్ తెరిసా వ్యవస్థాపకులు కె కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బూర్జ మండలం ఉప్పుని వలస గ్రామానికి చెందిన విశ్వేశ్వరాయ సేవా సంఘం అధ్యక్షులు కటకం రాజేశ్వర కు సేవారత్న స్టేట్ అవార్డు- 2025అవార్డు అందజేశారు. ఈ అవార్డు అందుకున్న సంఘ అధ్యక్షులు కట్టడం రాజేశ్వరరావు మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి సేవా సంఘం ద్వారా అనేక రకమైన కార్యక్రమాలు జరిపించడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న వారికి, ఆదుకోవడం రక్తదాన శిబిరాలు నిర్వహించడం, మెడికల్ క్యాంపులు, నిర్వహించడం, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం అనేక రకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మా సంఘ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డు అందజేయడం చాలా బాధ్యతగా తీసుకుంటానని , ఇంకా అనేక రకమైన కార్యక్రమాలు చేయడానికి ఇది ఉత్తేజ రూపంలో అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్, బూర్జు మండల ఉపాధ్యక్షులు ఉడుముడు సూర్యరావు మాట్లాడుతూ సమాజంలో విభిన్న ప్రతిభా వంతులకు గుర్తించి అవార్డులు అందజేయడం అందజేసిన సంస్థకు అవార్డులు అందుకున్న విభిన్న రంగాల ప్రతిభా వంతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి రిటైర్డ్ అగ్రికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ ఈ రామ్మోహన్ ,కొండవలస నరేష్ కుమార్ మిగతా సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## విజయ భవాని ఆలయం నందు వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మికత

– ప్రతీ రోజూ సుమారు 200 స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న హాయ గ్రీవ్ రావ్ గురు భవానీ



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో స్వామి కళ్యాణమండపం ఎదురుగా ప్రశాంతినగర్ లో వెలసి ఉన్న శ్రీ విజయ భవాని ఆలయం నందు కార్తీక మాసం సందర్భంగా ఆద్మాతికత ,సామాజికత వెల్లివిరిసింది. దూసి హాయ గ్రేవ్ రావ్ గురు భవాని తంబి భవాని ఆధ్వర్యంలో భవాని మాల ధారణ భవానులకు ,అయ్యప్ప మాలధారణ స్వాములకు శ్రీ వెంకటేశ్వర స్వామి ,మాలాధారణ స్వాములకు, శివమాల ధారణ స్వాములకు ఇతర దీక్షను తీసుకున్నటువంటి స్వాములందరినీ సుమారుగా ప్రతిరోజు 150 నుంచి 200 వరకు స్వాములను ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రోజు కి 16 రోజులు పూర్తి చేసుకుని కార్తీక నాలుగవ సోమవారం సందర్భంగా ఈరోజు అన్నదాతగా ,సరుబుజ్జిలి మండలం ,మతలబు పేట గ్రామవాస్తవ్యులు ,సనపల.రా , సుభాషిని వాళ్ల పుత్రుడు శరత్ బాబు చే అన్నదానం ఏర్పాటు చేశారు. స్వాములు అధిక సంఖ్యలో ప్రసాదాన్ని స్వీకరించారు.

## రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ చాలా బలంగా పని చేస్తుంది

ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

ఎస్టీ కమిషన్ ఛైర్మన్, సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

విజయవాడలో జరిగిన ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన దగ్గుపాటి



**అనంతపురం నవంబర్17 (ప్రజాజ్యోతి ప్రతినిధి )** రాష్ట్రంలో ఎస్టీ కులాల వారి హక్కులు, అభ్యున్నతి కోసం ఎస్టీ కమిషన్ బలంగా పని చేస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మల కళా క్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ ఛైర్మన్, ఇతర సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఎస్టి కమిషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సొల్ల బొజ్జి రెడ్డి, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకటప్ప, ఇతర కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా జిల్లాకు చెందిన వెంకటప్పకు ఎస్టీ కమిషన్ సభ్యుడిగా అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. నూతన కమిటీ సభ్యులు ఎస్టీలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్నింటినీ అందించేందుకు కృషి చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రధాన్యత ఇస్తుందన్నారు. ఎస్టీల్లో వెనుకబడిన వారి కోసం ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టనుందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎస్టీలకు తన వంతుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు అభివృద్దే ప్రధాన లక్ష్యం

౦-రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

– సండే మార్కెట్ వద్ద రోడ్డు పనులకు శంకుస్థాపన.

– ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మంత్రి నారాయణ.





**నెల్లూరు, నవంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** నెల్లూరు నగర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పునరుద్ఘాటించారు. సోమవారం ఉదయం సండే మార్కెట్ వద్ద రోడ్డు పనులకు మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. అలాగే ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద కోటి రెండులక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి రోడ్డు వద్ద నెలకొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులకు శంకుస్థాపన చేసామన్నారు. 44 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్ 31వ తేదీన ఈ రోడ్డును ప్రారంభిస్తామని తెలియజేశారు. రద్దీ ప్రాంతం కావటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వన్ సైడ్ రోడ్ పనులు తొలివిడతగా చేపట్టామన్నారు. మరో కోటి రూపాయలతో డిసెంబర్ 31 న రెండో సైడ్ రోడ్ పనులకు శంకుస్థాపన చేస్తానన్నారు. ఫిబ్రవరి 15 న రోడ్డును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సండే మార్కెట్లో వర్షాల సమయంలో నెలకొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సండే మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే ఈరోజు పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాలువలపై ఆక్రమణదారులు సహకరిస్తే పూడిక తీయించి వర్షపు నీరు సజావుగా వెళ్లే విధంగా చేస్తామన్నారు. తద్వారా సండే మార్కెట్లో మరోసారి వర్షపు నీరు నిలిచే అవకాశం ఉండదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## హిందూపురం లో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించిన కుడేరు మండల నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని కుదేరు మండలం వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కుదేరు మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తోపుదుర్తి రామాంజినేయులు కూడేరు ఇంచార్జి మరుట్ల పరమేష్ రెడ్డి కోఆప్షన్ మెంబెర్ సర్దార్ వాలెంటీర్స్ విభాగం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షులు శంకర్ నాయక్ సెల్ జనరల్ సెక్రటరీ సంగప్ప బీసీ సెల్ సెక్రటరీ ఎడమల ఈశ్వరయ్య బీసీ సెల్ జనరల్ సెక్రటరీ ఓబుళరెడ్డి సెల్ దేవరాజు బాట శివ సెల్ నాగేంద్ర పోలప్ప రామాంజి తదితరులు పాల్గొన్నారు

# కార్తీకమాసం కడ సోమవారం శ్రీ చాగలమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు.......





**చాగలమర్రి , నవంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో కార్తీకమాసం కడ సోమవారం సందర్భంగా శ్రీ చాగలమ్మ అమ్మవారి దేవస్థానంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు ఆధ్వర్యములో అమ్మవారికి ఆలయ పూజారులు పుల్లయ్య శర్మ , రవిశంకర్ శర్మ గార్లు విశేష పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యములో పూజ అనంతరం కార్తీక వనబోజనలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , జెట్టి సురేష్ , నీలి రాజేంద్ర , టిఎన్టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , చాగల మర్రి మండల అధ్యక్షుడు అలాంసా గారి మౌలాలి , ఇమామ్ హుస్సేన్ , ఆలయ కమిటీ సభ్యులు

# రుద్రవరంలో వైభవంగా గౌరమ్మ నిమజ్జనం, కార్తీక వనభోజనం.

**రుద్రవరం నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించిన గౌరమ్మ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. 13 రోజుల పాటు వైభవంగా పూజలందుకున్న గౌరమ్మను సోమవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఆనవాయితి ప్రకారం, కార్తీక పౌర్ణమి సందర్భంగా గౌరమ్మను ప్రతిష్టించి, 13 రోజుల పాటు ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ఆర్యవైశ్యులు మరియు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నాడు గౌరమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారిని మేళ తాళాలతో గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం, నల్లమల్ల సమీపంలో గల శ్రీ గుట్ట కొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న తంగేడు చెట్టు కింద నిమజ్జనం చేశారు. సాధారణంగా, గౌరీ దేవి ని కుమ్మరి మట్టితో తయారు చేయబడినందున, దానిని నీటిలో లేదా



పవిత్రమైన చెట్టు కింద నిమజ్జనం చేయడం ఆనవాయితి. తంగేడు చెట్టును హిందూ సంప్రదాయంలో పవిత్రంగా భావిస్తారు. తంగేడు పూలను కొన్ని ప్రాంతాలలో శివ పూజకు లేదా పండుగలకు ఉపయోగిస్తారు. మట్టితో చేసిన గౌరమ్మను ప్రకృతిలో విలీనం చేయడం అనేది అమ్మవారి శక్తి తిరిగి భూమిలోకి చేరి, అందరికీ శుభాలను కలుగజేస్తుందని



నమ్ముతారు. గౌరమ్మ నిమజ్జన కార్యక్రమం ముగిసిన వెంటనే, భక్తులందరూ గుట్ట కొండ నరసింహ స్వామి దేవస్థానం ఆవరణలో కార్తీక వన భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామ ఆర్యవైశ్యులు మరియు ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దైవ భక్తిని, ఐకమత్యాన్ని చాటుకున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





- మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలి
- ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి
- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైనా ఉపాధ్యాయులకు , తల్లిదండ్రులకు తెలియజేయాలి
- మండల ప్రజా పరిషత్ పాఠశాలను పరిశీలించిన
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు

**రణస్థలం ,ప్రజా జ్యోతి న్యూస్ :**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండల కేంద్రంలో స్థానిక ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన సోమవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పిల్లలకు అందించే నాణ్యమైన భోజనాన్ని పరిశీలించారు. భోజనం రుచికరంగా ఉందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం తయారు చేసి రుచికరమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని సిబ్బందిని సూచించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని ,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు తెలియజేయాలని భానోజీ నాయుడు తెలిపారు. క్రమశిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యతో ఏదైనా సాధించవచ్చునని ,విద్యయే విజయానికి తొలి మెట్టు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు , వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వనభోజన మహోత్సవం

- అధిక సంఖ్యలో పాల్గొన్న విశ్వ బ్రాహ్మణ కుటుంబ సభ్యులు
- ఆట పాటలతో ఆనందోత్సాహాల మధ్య జరిగిన కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ
- శాలువాతో ఘనంగా సత్కరించిన కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఆత్మీయత , ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా కార్తీకమాసాన్ని పురష్కరించుకుని కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజన మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం నాడు పొందూరు మండలం తండ్యాం మెట్ట గ్రామంలో మాదుగుల మామిడి తోటలో కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ అధ్యక్షతన



నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందోత్సాహాలతో వనభోజన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సమయాన్ని అనుసరిస్తూ ఏర్పాటు చేసిన వినోద



కార్యక్రమాల్లో చిన్నారులు ,మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్నఘటం గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. అనంతరం అందరూ కలిసి చిరునవ్వులతో వన భోజనానాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ,జిల్లా స్వర్ణకారుల సంఘం , జిల్లా విశ్వబ్రాహ్మల సంఘం , ఉద్యోగుల సంఘం , వివిధ మండల సంఘాలు ,పొందూరు , జి సిగడాం మండలాల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాములను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజ ,బిక్ష కార్యక్రమాలు

**శిరివెళ్ల నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి: సిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామం నందు కార్తీక మాసం పవిత్ర శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.వారి నివాసంలో బోయల కుంట్లతో పాటు పరిసర గ్రామాలకు చెందిన మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, శివ స్వాములు, భవాని స్వాములను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమం మరియు బిక్ష కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పవిత్ర మాలలు ధరించి దీక్షలో ఉన్న స్వాములు గృహంలో ప్రవేశించగానే శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం స్వాములు కార్తీక మాసానికి ప్రత్యేకమైన దేవతారాధనలు, పూజలు చేసి గ్రామానికి, కుటుంబానికి శుభాలు, శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆశీర్వదించారు. పూజల అనంతరం జరిగిన బిక్ష కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు అత్యంత , భక్తితో స్వాములకు బిక్ష సమర్పించారు. తరువాత స్వాములు



భగవన్నామ స్మరణతో భక్తి గీతాలు ఆలపిస్తూ భజన కార్యక్రమం నిర్వహించగా, ఆ ప్రాంగణం అంతా భక్తి పరవశంతో నిండిపోయింది.చివరగా స్వాములు కుటుంబ



సభ్యులకు ఆశీస్సులు అందిస్తూ, ఇటువంటి పవిత్ర సేవను కార్తీక మాసంలో నిర్వహించడాన్ని సంతోషంగా భావిస్తూ శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## అర్జీలు వెంటనే పరిష్కరించండి

**ప్రతి అర్జీ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలి – తహసీల్దార్ సంజీవ రెడ్డి,ఎంపీడీఓ సుబ్బారెడ్డి**



**దువ్వూరు, నవంబర్ 17, ( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీ నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి తెలిపారు. ఏ అర్జీ వచ్చిన మళ్లీ మళ్ళీ తిరిగిరాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్యక్రమంలో తహసీల్దార్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మి నారాయణ,డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివ కుమార్,దువ్వూరు సెక్టార్ సూపర్ వైజర్ వరలక్ష్మి మరియు వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

## గౌరీ శంకరుల తీర్థప్రసాదాలు సేకరించిన జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామం లో గౌరీ శంకరుల ఆలయం దగ్గర, గౌరీ దేవి అమ్మవారికి సారే సమర్పించే కార్యక్రమానికి హాజరైన జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముందు గా అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో యల్లపు దొరబాబు, కిర్లంపూడి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్,కర్రీ సూర్య ప్రసాద్, కర్రీ సూర్యకుమార్,జగపతినగరం గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు గారు, తోట వరుణ్, యల్లపు దొరబాబు,తూము కుమార్, చదరం చంటి, కాళ్ళ వెంకటేష్, కుర్ల చినబాబు, చిక్కాల కల్కి భగవాన్, బోండా నందిబాబు, నాగబోయిన శివ, బొండా రమణ, .సత్యనారాయణ, పెంటకోట శ్రీరాములు, కాళ్ళ సత్యనారాయణ, లక్కోజు కోటి, కోడెల నల్లబ్బాయి, దాడి పెద్ద బుజ్జి, ఆడారి సూరిబాబు, వీర్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు, తదితరులు పాల్గొన్నారు

## పాల ఉత్పాదక దారుల పరస్పర సహాయ సహకార సంఘం' ఎన్నిక వాయిదా.

**ఎంపీడీవో భాగ్యలక్ష్మి**



**రుద్రవరం నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం గ్రామ పంచాయితీ పరిధిలో జరగాల్సిన “పాల ఉత్పాదక దారుల పరస్పర సహాయ సహకార సంఘం” పాలకవర్గ సభ్యుల ఎన్నిక వాయిదా పడినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల ప్రక్రియ కోసం ఎన్నికల అధికారికి సాయంత్రం 4:00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంది. అయితే, ఈ సమయం వరకు ఎన్నిక జరగలేదని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. తదుపరి ఎన్నికల తేదీ మరియు వివరాలను అధికారులు త్వరలో వెల్లడిస్తామన్నారు.

## కార్తీక మాసాలను పురస్కరించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన దాడి చిన బుజ్జి



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** అతి పవిత్రమైన కార్తీక మాస ఆఖరి సోమవారమైన దినమున ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీక మాసాలను పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా అరసవెల్లి, శ్రీ సూర్యనారాయణ మూర్తివారి దేవస్థానమునకు విచ్చేసి సూర్యనారాయణ మూర్తి దర్శనము చేసుకొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించిన జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం జనసేన నాయకులు దాడి చిన్న బుజ్జి, చుట్టుపక్కల వివిధ ఆలయాలను దర్శించుకుని అక్కటి పురోహితులతో వేదమంత్రాల అక్షింతలతో స్వామివారి కృప కడక్షాన్ని పొంది ఆలయ ప్రాముఖ్యాన్ని తెలుసుకుని ఆనందించారు ఈ కార్యక్రమంలో జగపతినగరం గ్రామ పెద్దలు , మల్ల సుబ్బారావు, శిలపరశెట్టి రమణ, రాపేటి గణేశ్వరావు, బొడ్డేటి మరి డబ్బాయి, ఆడారి రమణ, శిలపరశెట్టి పాలు శివ, మరియు మద్దాల రమణ, దొడ్డి సూరిబాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదులకు త్వరిత పరిష్కారం అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ



**బాపట్ల నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చే ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో స్పష్టమైన విచారణతో నిర్ణీత గడువులోపే పరిష్కరించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సూచించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 63 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలపై వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కుటుంబ వివాదాలు, భూ సమస్యలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక ఇబ్బందులు వంటి పలు అర్జీలపై విచారణకు సూచనలు ఇచ్చారు. డిఎస్పీ రామాంజనేయులు, ఇన్స్పెక్టర్ రాంబాబు, ఎస్సై లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# 35 కోట్ల భారీ మోసం నలుగురు అరెస్ట్




**ఆళ్లగడ్డ నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ మార్గదర్శకత్వంలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ తాలూకా దొర్నిపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం. 95/2025 కేసులో నిందితులు నలుగురిని ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్ ఆధ్వర్యంలో 16 నవంబర్ సాయంత్రం దొర్ని పాడు కొండాపురం ప్రాంతంలో పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన నిందితులు అంతపు రాజా రెడ్డి (అనంతపురం జిల్లా) సింగతల ఉమా మహేశ్వర రెడ్డి (నంద్యాల జిల్లా) బాచిరెడ్డి వీరా రెడ్డి (దొర్నిపాడు) బాచిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (దొర్నిపాడు) కేసు వివరాలు ఉద్యోగాలు ఇస్తామని ప్రజలను నమ్మబలికి గ్రామాల వారీగా భారీగా డిపాజిట్లు వసూలు చేసినట్లు విచారణలో తెలిసింది. మొదట కుటుంబ సభ్యులకు డబ్బులు చెల్లించి నమ్మకం కల్పించి తరువాత మరింత మందిని చేర్చుకున్నారు. దీంవల్ల అనంతపురం జిల్లా గొడ్డుమర్రి గ్రామంలో 250 మంది, దొర్నిపాడు గ్రామంలో 950 మంది సహా మొత్తం 1200 మందినుంచి 35 కోట్లకు పైగా వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. చెల్లింపులు నిలిపివేయడంతో కేసులు నమోదవుతాయనే భయంతో నిందితులు పరారీలో ఉండగా, పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి ల్యాప్‌టాపులు, మొబైల్ ఫోన్లు, ప్రామిసరీ నోట్ కాపీలు స్వాధీనం చేసుకున్నారు. సులభంగా డబ్బు వస్తుందని చెప్పే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసపూరిత పథకాలపై నమ్మకం పెట్టొద్దని డీఎస్పీ కె. ప్రమోద్ విజ్ఞప్తి చేశారు. మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లికార్జున్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాది రైతు పక్షపాతి ప్రభుత్వం

ఎమ్మెల్యే పితాని



**పోడూరు, నవంబర్ 17,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**దేశానికి అన్నం పెట్టే రైతన్న పక్షాన నిలబడి మేలు చేసే ప్రభుత్వం మాది రైతు పక్షపాతి ప్రభుత్వం అని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం ఓడూరు గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొలుగోల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తేమ శాతాన్ని కొలిచే యంత్రాన్ని పనితీరును పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తూకం వేసి కాటా సక్రమంగా ఉందా లేదా అని పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో రైతు పండించిన ధాన్యాన్ని మిల్లర్లు లూటీ చేశారని రైతులు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే లేడని గత ప్రభుత్వాన్ని ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించి కాలువలు మురుగు కాలువలు ఆధునికరించామని చెప్పారు. తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సార్వ పంటకు వర్షాల కారణంగా నల్ల మచ్చ వచ్చిందన దీంతో రైస్ మిల్లర్ నుండి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతుల కోరారు. సార్వాలో జరిగిన పంట దిగుబడి నష్టం భర్తీ చేయాలంటే ఐ ఆర్ 126 రకాన్ని సాగుకు అనుమతి ఇవ్వాలని పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు దీంతో ఎమ్మెల్యే ఎక్స్పోర్టర్లతో మాట్లాడి రైతుల పండించిన ధాన్యం కొనుగోలుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బు జమ చేస్తామని చెప్పారు. ఇటువంటి ఇబ్బంది ఎదురైనప్పటికీ అధికారులు ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి రవికుమార్, నీటి సంఘం చైర్మన్ ఇందుకూరి నరసింహారాజు, ఉప సర్పంచ్ సాయిరాజు, మండల తాసిల్దార్ వై రవికుమార్ ఏవో దేవి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సతీష్ కుమార్ అనుమానాస్పద మరణంపై తక్షణ న్యాయం మరియు ఆర్థిక సహాయం అందించాలి

నిజాయితీగా పని చేసే అధికారులకు ప్రభుత్వం భరోసా కల్పించాలి

పత్తికొండ జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ కు శాశ్వతమైన ఆటస్థలం మరియు యాక్టివిటీ స్పేస్ ఏర్పాటు చేయాలి

బాలికలకు ఆట స్థలం కేటాయించి ప్రోత్సహించండి

పత్తికొండ నియోజకవర్గ జొన్నగిరి గోల్డ్ మైన్స్ లో జరిగిన అక్రమాల పైన సమగ్ర విచారణ జరపండి

\- పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ లోని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు రెండు ముఖ్య ప్రజా అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ఆర్డీఓ కు వినతి పత్రం సమర్పించారు. మాజీ టీటీడీ ఏవీఎస్వో సతీష్ కుమార్ అనుమానాస్పద మరణంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ?1 కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల భూమి, కుటుంబ సభ్యునికి గ్రూప్ 2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, మరియు నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. నిజాయితీ గల అధికారుల భద్రతను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా, 1962లో స్థాపించబడిన పత్తికొండ జెడ్పీ గర్ల్స్ హైస్కూల్‌కు శాశ్వతమైన ఆటస్థలం, యాక్టివిటీ స్పేస్ లేకపోవడం విద్యార్థినుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని పేర్కొంటూ, పత్తికొండ లో అందుబాటులో సరైన ప్రభుత్వ భూమిని కేటాయించడం లేదా అవసరమైతే టీటీడీ సహకారంతో టీటీడీ కళ్యాణమండపం మరియు అక్కడ ఉన్న ఖాళీ స్థలం కేటాయించాలి అని కోరారు. మహిళలు కప్ గెలిస్తే సంబరాలు చేసుకోవడం కాదు అదే మహిళలకు ప్రోత్సాహం, గ్రామీణ బాలికలకు సమాన క్రీడా అవకాశాలు అందించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. పత్తికొండ నియోజకవర్గం జొన్నగిరి గోల్డ్ మైన్స్ లో జరుగుతున్న అక్రమాలు పైన మరియు పత్తికొండ లో జరిగిన కబ్జాల పైన సమగ్ర రిపోర్ట్ ఇవ్వమని అడిగిన ఇవ్వకపోవడం పైన ఆర్డీఓ గారిని వివరణ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుల్తాన్, రహంతుల్లా, కృష్ణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎం.సి చైర్మన్, పాలకవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

**మైలవరం:( నవంబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు,జి.కొండూరు):**మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత సోమవారం మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన పొనకళ్ల నవ్యశ్రీని, వైస్ చైర్మన్ చేబ్రోలు రాజును, పాలకవర్గ సభ్యులను అభినందించారు.ఏ.ఎం.సి చైర్మన్, పాలకవర్గ సభ్యులు మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం లక్ష్యాల మేరకు రైతులకు అత్యుత్తమ సేవలు అందించాలని వారికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన.శిరివెళ్ళ విద్యార్థులు.



**శిరివెళ్ల నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజ. రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజ అన్నారు. స్కూల్ లైఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరివెళ్ళకు చెందిన విద్యార్థిని ,విద్యార్థులు అండర్ 17 విభాగంలో పదవ తరగతి విద్యార్థులు నవనీత ఎనిమిదో తరగతి విద్యార్థి మహబూబ్ బాషా అండర్ 14 విభాగంలో నాజియా వెస్ట్ గోదావరి కడప జిల్లా పులివెందులలో విభాగంలో నాజియా ఈనెల 21 వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షైక్షావలితెలియజేశారు.

## లెప్రసి సర్వే తనిఖీ

ప్రోగ్రాం అధికారి - జగదీష్ చంద్ర రెడ్డి





**శిరివెళ్ల నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలో సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి పరిధిలోని ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటింటి లెప్రసీ సర్వేను ప్రోగ్రాం అధికారి జగదీష్ చంద్ర రెడ్డి పరిశీలించారు. ప్రతి ఆశ మరియు మేల్ వాలంటీర్లు తప్పనిసరిగా ఉదయం 7గంటల నుండి 9 గంటల వరకు సర్వేలో పాల్గొనవలెనని తెలిపారు. అలాగే ప్రతి ఆశ ఒకటి, రెండు సస్పెక్టెడ్ కేసులను గుర్తించవలెనని తెలిపారు. ప్రతి టీమ్ ఇంటింటికి వెళ్లినప్పుడు చర్మం మీద ఉన్న మచ్చలను గుర్తించ వలెనని అలాగే ఇంటి గోడ మీద మార్కింగ్ చేయవలె నని తెలిపారు. గుర్తించిన సస్పెక్టెడ్ లెప్రసీ కేసులను పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ దగ్గరికి కన్ఫర్మేషన్ కొరకు పంపించవలెనని తెలిపారు. తప్పకుండా అనుమానిత కేసులను గుర్తించే విధంగా సర్వే నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ముకేశ్ డాక్టర్ ఆంజనేయులు మరియు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరమేశ్వరా... నమో నమః

\- భక్తజనులతో కిటకిటలాడిన ఉమా రామలింగేశ్వరాలయం

\- వేకువజాము నుండే పరమేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు చేసిన అర్చకులు శేఖర్ శర్మ



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పరమేశ్వరా నమో నమః అంటూ పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీకమాస నాల్గవ సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ వేద మంత్రోర్చనలతో శాస్త్రోక్తంగా పరమేశ్వరునికి అభిషేకాలు ,ప్రత్యేక పూజలు నిర్వహించారు .భక్తులు వేకువజాము ఆలయ ప్రాంగణం చేరుకుని , కొలనులో దీపాలను వదిలి ,మహా శివుడిని దర్శించుకున్నారు. ఓం నమః శివాయ అనే పంచాక్షరి మంత్రంతో ఆలయ ప్రాంగణం ఆద్మాతికతను సంతరించుకుంది.

## కాశిరెడ్డి నాయన గుడి వద్ద కిక్కిరిసిన భక్తజనం ఉచిత అన్నదానం



**శిరివెళ్ల నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల కేంద్రంలోని శిరివెళ్ల మెట్ట వద్ద గల కాశిరెడ్డి నాయన గుడి వద్ద కార్తీక కడ సోమవారం సందర్భంగా భక్తజనం కిక్కిరిశారు. కాశిరెడ్డి నాయనకు ఆంజనేయ స్వాముల వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాయాకర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకురాలు నాగేశ్వరమ్మ భక్తులకు స్వామివారి నైవేద్యం ప్రసాదం అందించి అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మక్కా సాయిబాబు నాయుడు



**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** కార్తీకమాస పురస్కరించుకుని జి సిగడాం మండలం మర్రివలస గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో కార్తీకమాస శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శంకర్ స్వామి ఆధ్వర్యంలో తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు పార్వతీ పరమేశ్వరులకు కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు,ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'కి స్పందన

**విద్యుత్ సమస్యలను వివరించిన 67 మంది వినియోగదారులు**

**ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**

**అనంతపురం, నవంబరు 17: (ప్రజాజ్యోతి ప్రతినిధి )**విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఎపిఎస్పిడిసిఎల్ నిర్వహిస్తున్న 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం జరిగింది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 67 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్ మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ఫార్మర్ల మార్పు, లో-ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ అంశాలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని వివరించారు. గతంలో 'డయల్ యువర్ సిఎండి' ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలలో అధిక శాతం సమస్యల్ని ఇప్పటికే పరిష్కరించామన్నారు. సాంకేతికపరమైన అడ్డంకులున్నవి మాత్రమే పెండింగులో వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకి రామ్, జె. రమణా దేవి, ఎన్. శోభావాలెంటీనా, కె. ఆదిశేషయ్య, యం. మురళీకుమార్, పి. సురేంద్ర నాయుడు, జనరల్ మేనేజర్లు చక్రపాణి, రాజశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, బాస్కర్ రెడ్డి,



ప్రసాద్, వెంకట రాజు, విజయన్, తదితరులు పాల్గొన్నారు.

# వేలంక గ్రామంలో ఘనంగా కోటి దీపోత్సవం





**గండే చల్లారావు దంపతులు చేతులు మీదుగా చేపట్టిన కార్యక్రమం**

**హాజరైన టీటీడీ పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ దంపతులు**

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో శ్రీ శ్రీ ఉమా కంటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కోటి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం నాలుగవ సోమవారం కావడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది, తుని తపోవనం శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారి అనుగ్రహంతో జగ్గంపేట నియోజవర్గం ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ దంపతుల ఆధ్వర్యంలో ఉమా నీలకంఠేశ్వర స్వామి సీతారామచంద్రస్వామి సన్నిధిలో కార్తీక పురాహుల కార్తీక బహుళ త్రయోదశి పురస్కరించుకొని ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి చంద్రమోహన్ శర్మ సమక్షంలో చేపట్టారు. గండే చల్లారావు సతీమణి రామలక్ష్మీ తులసి గండే అచ్యుత ఆనందరావు సతీమణి అనుషా నాగదుర్గ, దంపతులచే మరియు గండే కాశి విశ్వనాథం కుటుంబ సభ్యులతో కలిసి వేకువ జామునే శ్రీ లక్ష్మీ గణపతి సహిత స్వామి మరియు శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారి కి అభిషేకాలు హెమాలు చేపట్టారు సాయంత్రం పల్లకీలో ప్రత్యేక పూజా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. వేద పండితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ పాలక వర్గ సభ్యులు జ్యోతి నెహ్రూ, శ్రీమతి మణి దంపతులచేతులు మీదుగా మొదటి దీపం వెలిగించారు, గ్రామ ప్రజలు, భక్తులు చేతులమీదుగా కోటి దీపోత్సవం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

# రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ సమావేశం





**పాల్గొన్న ఎమ్మెల్యే వసంత**

**రెడ్డిగూడెం :( నవంబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు,జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గ పరిధిలోని.. రెడ్డిగూడెం మండలంలో సోమవారం జరిగిన మండల పార్టీ సమావేశంలో మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వారి అభ్యున్నతికి శ్రీకారం చుట్టింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. అలాగే సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, అన్న ఎన్టీఆర్ ఆశయాలు సాధిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు. రాజకీయం అంటే అధికారం చెలాయించడం కాదని, ప్రజలిచ్చిన అధికారాన్ని దేశ, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి వినియోగించడమన్నారు. ఇదే స్ఫూర్తితో నేడు తెదేపా జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పార్టీని నడిపిస్తున్నారన్నారు. అలాగే మనమంతా పార్టీని మరింత బలోపేతం చేసి, ఐకమత్యంగా కలసిమెలసి ఉండి ముందడుగు. వేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పటిష్టతను నిరూపించాలని ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని, వారి సంక్షేమం కోసం తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అలాగే టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ రమణ మహర్షి అనాధశ్రమాన్ని సందర్శించిన తిరువూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె సూర్యతేజ

**తిరువూరు:( నవంబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు,జి.కొండూరు):** డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశానుసారం తిరువూరు పట్టణం జన్మభూమి రోడ్ లో గల భగవాన్ శ్రీ రమణ మహర్షి స్వచ్ఛంద సేవాసంస్థ లోని దివ్యాంగుల ను వృద్ధుల ను అనాధ బాలల ను ఈ రోజు తిరువూరు గౌరవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె సూర్య తేజ ప్రముఖ న్యాయవాదులతో కలసి సందర్శించారుబి వికలాంగులు వృద్ధులు ఉండే వసతి సౌకర్యాలు వారి ఆరోగ్యం , తినే ఆహారం ధరించే దుస్తులు పరిశీలించారుబి అనాధ ఆశ్రమం అద్దె ఇంటిలోనే నిర్వహించడం వలన వారికి ప్రభుత్వం నుంచి ప్రక్కా భవనం స్థల కేటాయింపునకు కె సూర్య తేజ హామీ ఇచ్చారు ఈ సంధర్భం గా ఆశ్రమ నిర్వాహకులు వెంపాటి అబ్రాహామ్ స్థలము కేటాయించాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ కె సూర్య తేజ కి వినతి పత్రం అందజేసారు ఈ సంధర్భం గా ఆశ్రమం లో ఉంటున్న అనాధలకు వృద్దులకు ఎలాంటి సమయంలో ఆపద వచ్చినా న్యాయవాదులతో కలసి తాను సైతం అండ గా ఉంటామన్నారు. అనంతరం వికలాంగులకు వృద్దులకు అనాధలకు ప్రముఖ న్యాయవాదులతో కలసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల వెంకటరెడ్డి , బార్ అసోసియేషన్ మాజి అధ్యక్షులు మర్సకట్ల కుమార్ , మేకల నాగేంద్ర ప్రసాద్ మాజి అధ్యక్షులు రాజవరపు శ్రీనివాసరావు , ప్రముఖ న్యాయవాది కొత్తపల్లి ఆనంద్ స్వరూప్ అత్తులూరి



శ్రీనివాస రావు పి రామసీత తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 17.**పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం గ్రంథాలయాధికారిణి వి శాంతకుమారి ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో కవులు మామిడిశెట్టి శ్రీనివాస్ కోలాటి పెద్దిరాజు కొల్లాబత్తుల సూర్యకుమార్ పాల్గొని తమ కవితలు వినిపించి రంజింప చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి కెవివి సత్యనారాయణ సభ్యులు బైలా శ్రీధర్ పి ఆర్వో ఎం ఎన్ వి సాంబశివరావు భారతీయ విద్యా భవన్ ఉపాధ్యాయులు పాఠకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఠ

## హిందూపురం లో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించిన కుడేరు వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని కుడేరు మండలం వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్నకొండప్ప శ్రీనివాస్ నాయుడు డిమాండ్ చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి కానీ వైసీపీ కార్యకర్తలు జోలికి వస్తె ప్రతి అధికారిని డిజిటల్ బుక్ లో సేవ్ చేసుకొని అన్యాయం చేసిన ప్రతి అధికారి అంతు తెలుస్తామని హెచ్చరించారు మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ రెడ్డిఆధ్వర్యం లోనే ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ కుటుంబ సభ్యులు పని చేస్తారని తెలిపారు మా నాయకులు, కార్యకర్తలు దేనికైనా సిద్ధంగా ఉన్నామని తెలియచేశారు స్థానిక సంస్థలు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున మా పార్టీ నాయకులు సంసిద్ధంగా ఉన్నామని తెలియచేశారు.

## లక్ష్మీ గణపతి మహా కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత



**కొండపల్లి (ఐడిఏ):( నవంబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు, జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సోమవారం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పారిశ్రామిక వాడలో (ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ ఏరియా) వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం ప్రతిష్ట జరిగి పాతిక సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయంలో మహాకుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వసంత లక్ష్మీ గణపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వరుడిని సతీ సమేతంగా దర్శించుకున్న ఆమదాలవలస సి. ఐ పాండ్రంగి సత్యన్నారాయణ


- ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు
- వేద మంత్రోర్చనలతో పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు





**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఆముదాలవలస మున్సిపాలిటీ గేదెలవానిపేట, మెట్టక్కివలస జంక్షన్ వద్ద వెలసి ఉన్న శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం నందు కార్తీకమాసం నాల్గవ సోమవారం భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు , శివ స్వామి మాల ధారణ గురుస్వామి అగు బంకుపల్లి దుర్గ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేకవజామున మూడు గంటల నుంచి ముందుగా శివ మాలాధారణ స్వాములతో అభిషేకాలు చేయించారు. ఈ సందర్భంగా ఆముదాలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ సతీ సమేతంగా ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికారు. పురోహితుల వేద మంత్రోర్చనలతో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. భక్తజనులతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది . స్వామిని దర్శించుకున్న అనంతరం సి.ఐ శివ స్వాములతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద సమారాధన కార్యక్రమంలో పాల్గొని ,స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎస్ . ఐ సత్యన్నారాయణ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# బొబ్బిలి కోటను సందర్శించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..





**విజయనగరం నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** నేడు ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు చారిత్రక ప్రాధాన్యం ఉన్న బొబ్బిలి కోటను సందర్శించారు. ఈ సందర్భంగా తన మిత్రుడు, బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ బేబినాయన గారు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారిని సాదరంగా ఆహ్వానించి, గౌరవప్రదంగా శాలువాతో సత్కరించి, ప్రతిష్టాత్మకమైన బొబ్బిలి వీణను బహుమతిగా అందజేశారు. అనంతరం కోటలోని దర్బార్ మహల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి, అలనాటి బొబ్బిలి యుద్ధంలో ఉపయోగించిన ఆయుధాల చరిత్ర, వాటి ప్రత్యేకతను అక్కడి ప్రతినిధులు వివరించారు. అలాగే అప్పట్లో ఉపయోగించిన రాజవంశానికి చెందిన కార్లు, రాజుల చిత్రపటాలు, కోటలోని ముఖ్య ప్రదేశాలు అన్నింటినీ ఎమ్మెల్యే గారు వీక్షించారు.

## జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విశేషంగా

**కృషిచేసిన వాలంటీర్లను సత్కరించిన కొట్టే వెంకటేశ్వర్లు**




**దుత్తలూరు నవంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి) డి. ప్రసాద్** జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ సభ్యులు, ఉదయగిరి నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కొట్టే వెంకటేశ్వర్లు గత రెండు రోజులుగా ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాలలో జనసేన పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విశేషంగా కృషిచేసిన 52 మంది వాలంటీర్లను నియోజకవర్గంలోని గ్రామ గ్రామం తిరుగుతూ వారి నివాసాలకు వెళ్లి అభినందించి జనసేనాని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటం, స్వీట్ బాక్స్ లు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, పంచాయితీ, జడ్పిటిసి, ఎంపిటిసి, ఎన్నికలలో జనసేన పార్టీ విశేషంగా కృషి చేయాలని దానిలో భాగంగా వచ్చే సంవత్సరం నిర్వహించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం గ్రామస్థాయి, మండల స్థాయిలో, పూర్తిస్థాయిలో పూర్తిచేసి రాష్ట్రంలోనే ఉదయగిరి నియోజకవర్గం మొదటి స్థానంలో వచ్చేటట్టు కృషి చేయాలని పవన్ కళ్యాణ్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలని, అలాగే జనసేన పార్టీ ఆశయాలు ప్రజలకు వివరించాలని వాలంటీర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 8మండలంలోని వాలంటీర్లను కలిసి సత్కరించారు.

## దేవస్థాన సమస్యలను రాజకీయం చేయడం సరికాదు....



**విడవలూరు నవంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్)** దేవస్థానం సమస్యను రాజకీయం చేయడం సరి కాదనిమండలం లోని రామతీర్థం గ్రామంలో వెలసినటువంటి శ్రీ కామాక్షితాయి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు చైర్మన్ అత్తిరాల సురేష్ పాలకమండలి సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం రోజు రాత్రి 7 గంటల సమయంలో ఓ వ్యక్తి పూర్తిగా మద్యం సేవించి గుడి ప్రాంగణంలో మహిళలు ఉన్నారని కూడా లేకుండా నగ్నంగా ప్రవర్తిస్తున్నాడాన్ని గుర్తించిన పాలకమండలి సభ్యులు అతని ప్రశ్నించడం జరిగిందని అన్నారు. దీంతో ఆ వ్యక్తి గుడి ప్రాంగణం అని కూడా చూడకుండా నోటికి వచ్చినట్టు తప్పుడు పదజాలంతో మాట్లాడడం జరిగిందని అన్నారు. దీనిని ఖండించినందుకు చైర్మన్ మరియు వాచ్ మెన్ పై దాడి చేయడంతో అతనికి భక్తులు దేహశుద్ధి చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే చైర్మన్ సురేష్ పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భాన్ని నేడు కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దేవస్థానంలో జరిగిన సంఘటనని రాజకీయాన్ని చేస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఎవరైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా శివోహం అన్నప్రసాద సేవకు విశేష ఆదరణ



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ప్రతి సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా సోమవారం కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా భక్తులు, ప్రజల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ఈ వారి సింగంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అనసూయల కుమారుడు శివశంకర్ రెడ్డి, కోడలు నిశిధ, గంగిరెడ్డి మాధవ రెడ్డి, జయలక్ష్మి దంపతులు, ఎవరెస్ట్ లాడ్జ్ మూల ఈశ్వరరెడ్డి ఆశీస్సులతో వారి కుమార్తెలు, అల్లుళ్లు, వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించగా దాదాపు 1300 మంది ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, ఇతర సభ్యులు, దాతల తరపున వారు పాల్గొన్నారు.

## మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా మరో అడుగు వేసిన ఎమ్మెల్యే పుట్ట



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు మున్సిపాలిటీ నందలి ప్రతి వార్డు నందు రోడ్లు, డ్రైనేజీస్ ,త్రాగునీటి సరఫరా మరియు వీధి లైట్లు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ఇప్పటికే కోట్ల రూపాయలు పనులు ప్రారంభించి పూర్తి చేయటం జరిగింది. అందులో భాగంగా ఇవాళ కృష్ణాపురం నందు 9 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనిని టెంకాయ కొట్టి ప్రారంభించటం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపటమే తన లక్ష్యమని తెలిపారు.

## సిఐఐ సమ్మిట్ ఒప్పందాల గురించి ప్రెస్ మీట్ ద్వారా వెల్లడించిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే





**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైజాగ్ లో ఈనెల 14,15 తేదీలలో జరిగిన సిఐఐ సమ్మిట్ ద్వారా 613 ఒప్పందాలు జరిగాయని, 13లక్షల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు సుముఖత వ్యక్తం చేశారని, దీని ద్వారా దాదాపు 16 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలు, సిఐఐ సమ్మిట్ ద్వారా పారిశ్రామిక వేత్తలను ఆకర్షించారని, అభివృద్ధ వికేంద్రీకరణ కు ప్రాధాన్యత ఇస్తూ ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ మూడు ప్రాంతాల్లో సమగ్ర టఅభివృద్ధికి కట్టుబడి వున్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రాంతంలో కూడా ఈ సమ్మిట్ ద్వారా పరిశ్రమలు రానున్నాయని, కడప జిల్లాలో చింతా, హెక్సా, జెన్ రిపోర్ట్ వంటి సంస్థలు రానున్నాయని వివరించారు. వీరు పరిశ్రమల ఏర్పాటు కోసం సింగిల్ విండో ద్వారా దరఖాస్తు చేసుకున్న వెంటనే ఈజ్ ఆఫ్ డూయింగ్ కింద 21 రోజుల్లో అనుమతి లభిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం గత ప్రభుత్వంలా విద్వంస ప్రభుత్వం కాదని ఉన్న పరిశ్రమలు తరిమేసే స్థితి ప్రభుత్వం పోయి కొత్త పరిశ్రమలు తెచ్చే ప్రభుత్వం వచ్చిందని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇటీవల చౌడూరు వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు కల్పించామన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్, సగర కార్పోరేషన్ డైరెక్టర్ సీతంపల్లె చంద్ర, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన అంకెం సురేష్ దంపతులు



**మైలవరం:( నవంబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు, జి. కొండూరు):** మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో ఎన్టీఆర్ జిల్లా మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ గా నియమితులైన పొనకళ్ళ నవ్య శ్రీ , వైస్ చైర్మన్ గా చెబ్రోలు రాజు మరియు ఇతర డైరెక్టర్లు నేటి ఉదయం మార్కెట్ యార్డు కార్యాలయంలో పదవి భాద్యతలు చేపట్టగా వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసిన మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ మరియు, రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని, ఎమ్మెల్యే వసంత నాయకత్వంలో నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## అగస్త్యేశ్వర స్వామి దేవస్థానానికి లక్ష రూపాయల విరాళం




**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానానికి సోమవారం హైదరాబాద్ నగరం కాచిగూడకు చెందిన కొలిశెట్టి ప్రవీణ్ కుమార్, వైష్ణవి వారి కుమార్తె ఇక్షిత విరాళంగా రూ. లక్ష ఆలయ అసిస్టెంట్ కమీషనరు జె. వెంకట సుబ్బయ్య, ధర్మకర్తల మండలి అధ్యకుడు ఆలయ చైర్మన్ వంగల నారాయ రెడ్డి ఆలయ అర్చక వారి సమక్షములో అందచేశారు. అదేవిధంగా చివరి కార్తీక సోమవారం సందర్భంగా వేకువ జామున నుండి ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, నోములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తాదులు విరివిగా పాల్గొని స్వామి అమ్మవారులను దర్శించుకొని, భక్తాదులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంకాలం ఆకాశ దీపం కార్యక్రమం నిర్వహించారు. కాగా నాలుగవ సోమవారము ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా టూ టౌన్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు బందోబస్త్ నిర్వహించారు.

## నేడే పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్సీలో కొత్త డిజిటల్ ఎక్స్‌రే యూనిట్ ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న

**పత్తికొండ ఎమ్మెల్యే శ్రీ కే. ఈ శ్యామ్ కుమార్**



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్సీలో కొత్త డిజిటల్ ఎక్స్‌రే యూనిట్ ప్రారంభోత్సవాన్ని కి గౌరవనీలు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీ కే. ఈ శ్యామ్ కుమార్ మంగళవారం ఉదయం న ప్రారంభోత్సవం చేయుచున్నారు ఈ సదుపాయం ప్రారంభమవడం మా ఆసుపత్రి వైద్య సేవలకు పెద్ద మైలురాయి అని డాక్టర్ కల్పన సూపరింటెండెంట్, సిహెచ్సీ చెప్పుకోవచ్చు.

**ఈ ఆధునిక ఎక్స్‌రే యూనిట్ ద్వారా:**

హై రెజల్యూషన్ ఇమేజింగ్ అందుబాటులోకి వస్తుంది,ఫ్రాక్చర్లు, ఛాతి ఇన్ఫెక్షన్లు, లంగ్ డిసీజులు, జాయింట్ సమస్యలు వంటి కేసులను మరింత ఖచ్చితంగా మరియు వేగంగా గుర్తించగలం, ట్రామా ఎమర్జెన్సీ కేసులకు వెంటనే డయాగ్నోసిస్ ఇవ్వవచ్చు,పేషెంట్‌కి అవసరంలేని రిఫరల్స్ తగ్గిపోతాయి, కిరణాల మోతాదు కూడా పేషెంట్లకు చాలా తక్కువగా ఉంటుంది, ఇది మరింత సురక్షితం,గ్రామీణ ప్రజలకు అత్యాధునిక డయాగ్నస్టిక్ టెక్నాలజీ సులభంగా అందుబాటులోకి వస్తుంది. డాక్టర్ కల్పన సూపరింటెండెంట్, సిహెచ్సీ తెలిపారు.

## రేపు ప్రధాని మోదీ పుట్టపర్తికి రాక

**సత్యసాయి 100 జన్మదిన వేడుకల్లో పాల్గొనునున్న దేశ ప్రధాని.**



**అనంతపురం. నవంబర్ 17:(ప్రజాజ్యోతి ప్రతినిధి ).**కలియుగ దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 జన్మదిన వేడుకలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టపర్తి బుధవారం రానున్నారు. శ్రీ సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిగ్విజయంగా నిర్వహిస్తున్న సందర్భంగా ముక్యమంత్రి నరచంద్రబాబు నాయడు పిలుపుమేరకు ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నట్లు తెలిసింది వారితో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు వి వి ఐ పి లు విదేశాల్లో ఉన్న శ్రీ సత్య సాయి భక్తులు అనేకులు వస్తున్న సందర్భంగా పోలీసులు పటిష్ట బందోభాస్తూ నిర్వహిస్తున్నారు..

## వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ మొదటి సమావేశం



**కొవ్వూరు/తాళ్లపూడి, నవంబర్ 17 , ప్రజాజ్యోతి** కొవ్వూరు లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన పాలకవర్గం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సమావేశాన్ని ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు పలు అంశాలపై పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సమావేశంలో ఏఎంసి వైస్ చైర్మన్ రేఖపల్లి. మంగామణి, మున్సిపల్ చైర్మన్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు

## సాయిబాబాని దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం:( నవంబర్ 17 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు, జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఇబ్రహీంపట్నంలోని ఏ కాలనీలో కొలువుదీరిన సాయినాధుడిని సోమవారం దర్శించుకున్నారు. సాయిబాబా మందిరం 23వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అలాగే సాయిబాబా వారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు, మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ను విజయవంతం చేయండి.

..జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.



**నవంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు,డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 19 న పిఎం కిసాన్ పథకం- అన్నదాత సుఖీభవ రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నాయి.. ఈ కార్యక్రమం నకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం లో పాల్గొన నున్నారని తెలిపారు. నవంబర్ 19 న కార్యక్రమం లో...మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కడప విమానాశ్రయం నకు చేరుకొని హెలికాప్టర్ ద్వారా పెండ్లి మర్రి కి చేరుకొని తదుపరి ముఖ్యమంత్రి గ్రోమోరు ఎరువుల దుకాణ లో రైతులతో ముఖాముఖి,అనంతరం రచ్చ బండ వద్ద దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగం ను వర్చువల్ విధానంలో రైతులతో కలిసి పాల్గొన్న అనంతరం రైతులతో ముఖాముఖి లో పాల్గొన నున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధితా ధికారులు చర్యలుచేపట్టాలన్నారు .రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన లో భాగంగా విధులుకేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాలల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భద్రతా,పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు .ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు ,ఫైర్, ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటు లో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు.హెలిప్యాడ్, రచ్చబండ వద్ద ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డి పి ఓ ను ఆదేశించారు.సుందరీకరణ పనులు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్,అర్జీల స్వీకరణ లకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు లో భాగంగా పటిష్ఠ బ్యారీకేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో..సి ఎం ఓ భద్రతాధికారి కృష్ణారావు, డ్వామా,డి ఆర్ డి ఏ,మెప్మా పీడీ లు ఆదిశేషారెడ్డి,రాజ్యలక్ష్మి,కిరణ్ కుమార్,కడప,జమ్మలమడుగు, బద్వేలు,పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఎర్విన్, సాయి శ్రీ, చంద్ర మోహన్,చిన్నయ్య, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈఓ ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరవెల్లి జాతరను వైభవోపేతంగా నిర్వహించాలి

స్వామివారి ప్రసాదం తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

జాతరపై మంత్రి కొండ సురేఖ సమీక్ష




**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లన్న కల్యాణం, జాతరలను తెలంగాణ ఆధ్యాత్మిక సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వైభవోపేతంగా నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు వేలాదిగా జాతరకు తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఏ చిన్న పొరపాటు తలెత్తకుండా పటిష్టమైన కార్యాచరణతో ఏర్పాట్లు చేయాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశం కంటే ముందు మల్లన్న జాతర, కళ్యాణం పోస్టరును మంత్రి సురేఖ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, ఆర్డివో, కొమురవెల్లి ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్, ఆర్టిసి డిపో మేనేజర్, డిఎంహెచ్ఓ, డిపిఓ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఫైర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ తదితర శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. రివ్యూ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి సురేఖ మాట్లాడుతూ. గత సంవత్సరం కంటే మరింత వైభవోపేతంగా మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతరను నిర్వహించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం జాతర, కల్యాణం నిర్వహించిన సమయంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సారి అవి రాకుండా చూడాలని సూచించారు. డిసెంబర్ 14 ఉదయం 10.45 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణాన్ని, జనవరి 18 నుండి 10 వారాలపాటు మార్చి 16 వరకు జాతరను నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ఈ దిశగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని పోలీస్, విద్యుత్, వైద్యారోగ్యం, ఆర్టీసి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కల్యాణాన్ని వీక్షించి, స్వామి అమ్మవార్లను దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యేందుకు వీలుగా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ కలెక్టర్ ను నిర్దేశించారు. స్వామివారి ప్రసాదం తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మంత్రి అధికారులకు సూచించారు. జాతర జరుగుతున్నన్ని రోజులు సాయంత్రాల్లో కళాబృందాలచే ఒగ్గుకథ వంటి జానపద కళారూపాలను ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖకు ఆదేశాలివ్వాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. కల్యాణోత్సవానికి వారం రోజుల ముందే సర్వసన్నద్ధంగా వుండేలా కార్యాచరణను వెంటనే అమలుపరచాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. ఆలయంలో... ఆలయ ఆవరణలో పరిశుభ్రత తప్పనిసరి అని..అందుకోసం అవసరమైతే పారిశుధ్య సిబ్బందిని ప్రత్యేకంగా అపాయింట్ చేసుకోవాలని కలెక్టర్ కు చెప్పారు.

# పొగమంచు తీవ్రత దృష్ట్యా వాహనాలను నెమ్మదిగా జాగ్రత్తగా డ్రైవ్ చేయండి




**జగిత్యాల :** శీతాకాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ఉదయం మరియు రాత్రి వేళల్లో రహదారులపై పొగమంచు అధికంగా ఏర్పడుతోంది. దీనివల్ల ముందున్న వాహనాలు స్పష్టంగా కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అన్ని వాహనదారులు తప్పనిసరిగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు వాహన వేగం తగ్గించుకోవాలి, ఆవశ్యకమైతే రోడ్డు పక్కకు ఆపి పరిస్థితి మెరుగుపడిన తర్వాతే ప్రయాణం కొనసాగించాలని, హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి ప్రయాణించాలి. హెడ్‌లైట్లు హై-బీమ్‌లో పెట్టకుండా లో-బీమ్‌లో ఉపయోగించాలని,ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. ఆకస్మికంగా బ్రేక్ వేయడం ప్రమాదాలకు దారితీస్తుందని,పొగమంచు ఉన్నప్పుడు ఓవర్‌టేక్ (ఓవర్ టేక్ ) చేయడం అత్యంత ప్రమాదకరం. ఎదురుగా లేదా పక్కన ఉన్న వాహనాలు స్పష్టంగా కనిపించనందున, ఓవర్‌టేక్ ప్రయత్నాలు తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చునని,పొగమంచు అధికంగా ఉన్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయకండి. ఒకవేళ రోడ్డు పక్కన పార్క్ చేయాల్సి వస్తే ఇండికేటర్లను ఆన్ చేయాలి. రోడ్ బే, పెట్రోల్ బంక్ వంటి సురక్షిత ప్రదేశాల్లో ఆగడం మంచిదని.రోడ్డుపై జీబ్రా లైన్లు, సైన్‌బోర్డులు కనిపించకపోవచ్చని గుర్తుంచుకొని అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని,బైక్ రైడర్లు తప్పనిసరిగా హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ధరించాలని,పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా చూసి, అవసరమైతే వాహనాలు పూర్తిగా ఆగేవరకు వేచి ఉండాలనిహైవేలపై ప్రయాణించే వారు ముందుగానే వాతావరణ పరిస్థితులు తెలుసుకుని బయలుదేరాలని, బస్సులు, లారీలు, ఆటోలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలని వాహనదారులకు, ప్రజలకు ఎస్పీ సూచనలు చేశారు. శీతాకాల రాత్రుల్లో పొగమంచు వల్ల దృష్టి తగ్గడం సహజం కానీ ప్రమాదాలు మాత్రం మన జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు అని ప్రతి డ్రైవర్ ఓర్పు, అప్రమత్తత, నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చు అని పై సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్పీ సూచించారు.

## సెలెక్ట్ మొబైల్ షోరూం నూతన ప్రారంభోత్సవం







**కర్నూలు ప్రతినిధి నవంబర్ 17 ( ప్రజాజ్యోతి న్యూస్ )** కర్నూల్ నగరంలో సెలెక్ట్ మొబైల్ నూతన షోరూం సందర్భంగా స్కాన్ చేయండి బహుమతి పొందండి అంటూ సెలెక్ట్ మొబైల్ జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలియజేశారు స్థానిక మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ ఎదురుగా నూతన షోరూం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి నూతనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా మొబైల్ కొనుగోలు చేసిన వారికి ఐదు రకాల బహుమతులు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు.స్మార్ట్ టీవీ కొనుగోలు చేసిన వారికి ఒకటి కొంటే మరొకటి ఉచితం,లేదా టీవీ కొన్నవారికి ప్రత్యేక సౌండ్ సిస్టం బార్ ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజాసేవే మా లక్ష్యం

**ప్రజావాణిలో ప్రజలతో నేరుగా సంభాషించిన జిల్లా ఎస్పీ**

**పోలీసుల స్పందనతో ప్రజావాణిలో సమస్యలకు పరిష్కారం :**

**సోమవారం ప్రజావాణిలో 10ఫిర్యాదుల స్వీకరణ**

**వనపర్తి :** ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 10మంది పిర్యాదు దారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదుల్లో 01 - భూతగాదాల ఫిర్యాదులు06 భార్యభర్తల పిర్యాదులు03 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## ప్రజావాణి కి 288 దరఖాస్తులు

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 288 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే.

**తల్లిదండ్రుల జ్ఞాపకార్థంచేయూత అనాధాశ్రమానికి.రూ .6 లక్షల విలువగల వాహన వితరణ చేసిన ఎమ్మెల్యే.**

**వనపర్తి :** ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసిన అన్నదాశ్రమ నిర్వాహకులు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. చిట్యాల చేయూత అనాధాశ్రమానికి తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు సాయి రెడ్డి, వెంకటమ్మ జ్ఞాపకార్థం రూ 6 లక్షల విలువ గల వాహనాన్ని అందించారు. కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకొని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే తన గొప్ప మనసును చాటుకున్నారని చేయూత అనాధాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి వాపోయారు.చేయూత అనాధాశ్రమం నుంచి గ్రామాలలోని అనాథ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు ఈ వాహనాన్ని ఉపయోగించినట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారుమానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత మార్చ్ ను పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘనంగా నివాళులర్పించిన-భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు...

**జగిత్యాల :** కొత్త బస్టాండ్ లో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి భారత సురక్ష సమితి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు మనము సమైక్య భారతదేశాన్ని చూడగలుగుతున్నామని దేశంలోని 562 స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసి ఇండియన్ బిస్మార్క్ గా పిలువబడినాడని స్వతంత్రానంతరము భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా హోం మంత్రిగా సేవలందించాడని నిజాం నిరంకుశ పరిపాలన నుండి సైనిక చర్య ద్వారా తెలంగాణకు విముక్తి కల్పించి మనకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com